విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 176 | volume: 1, Issue: 176 | శనివారం 24 జనవరి 2026 పేజీలు : 8 వెల : 3.00

## తిరువనంతపురంలో మోదీకి ఘన స్వాగతం



**తిరువనంతపురం:** తిరువనంతపురం నగరానికి చేరుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ప్రజల నుంచి ఉత్సాహభరిత స్వాగతం లభించింది. నగరంలో నిర్వహించిన రోడ్‌షో సందర్భంగా రహదారుల వెంట పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి తమ ఆత్మీయతను, మద్దతును వ్యక్తం చేశారు. నగరమంతా కనిపించిన ఉత్సాహం రాజకీయంగా విశేష ప్రాధాన్యం సంతరించుకుంది. రోడ్‌షోలో ప్రజల్లో కనిపించిన స్పందన భారతీయ జనతా పార్టీపై పెరుగుతున్న విశ్వాసానికి స్పష్టమైన సంకేతమని మోదీ పేర్కొన్నారు. ఇటీవల జరిగిన నగర కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల్లో ప్రజల తీర్పు ఇదే విషయాన్ని మరింత బలంగా చాటిచెప్పిందని ఆయన అభిప్రాయపడ్డారు. తిరువనంతపురం నగర అభివృద్ధిపై ప్రజలు పెట్టుకున్న ఆశలు, ఆకాంక్షలు ఈ స్వాగతంలో స్పష్టంగా కనిపించాయని మోదీ తెలిపారు. మెరుగైన పౌర సదుపాయాలు, పారదర్శక పాలన, ప్రజలకు చేరువైన సేవలు కావాలనే సంకల్పమే ఈ విశ్వాసానికి కారణమని అన్నారు. ప్రజల ఆశీస్సులతో జాతీయ ప్రజాస్వామ్య కూటమి తిరువనంతపురం నగరానికి అభివృద్ధి, మెరుగైన పౌర సేవలు, భవిష్యత్తు అందించేందుకు పూర్తిగా కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. నగరాన్ని మరింత ప్రగతిపథంలో నడిపించడమే తమ లక్ష్యమని ఆయన వెల్లడించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి



**జగిత్యాల:** జగిత్యాల జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల పనుల్లో జరుగుతున్న జాప్యంపై ఆందోళన వ్యక్తం చేసిన కలెక్టర్, వెంటనే వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో మార్క్ ఔట్ చేయని ఇందిరమ్మ ఇండ్లు జిల్లావ్యాప్తంగా మొత్తం 11,079 పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ ఇండ్లకు మార్చి 31 నాటికి ముగ్గు పోసి నిర్మాణ పనులు ప్రారంభించాలని స్పష్టం చేశారు. ఇప్పటికీ మార్క్ ఔట్ చేయని ఇండ్లను రద్దు చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించిన వెంటనే బేస్మెంట్ దశ వరకు పనులు త్వరగా పూర్తయ్యేలా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంపీడీవోలు, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని పనులు వేగవంతం చేయాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లకు స్వచ్ఛ భారత్ మిషన్ కింద వ్యక్తిగత మరుగుదొడ్ల మంజూరుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మరో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో, మండలాల్లో వివిధ దశల్లో ఉన్న ఇండ్లను మార్చి నాటికి పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. నిధులు లేని సందర్భాల్లో మహిళా సంఘాల ద్వారా స్వయం సహాయక రుణాలు అందించాలని, నిర్మాణ పురోగతిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు ఆలస్యం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## ప్రపంచ ఆరోగ్య సంస్థకు అమెరికా గుడ్‌బై




**వాషింగ్టన్:** ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి అమెరికా అధికారికంగా వైదొలుగుతున్నట్లు ప్రకటించడం అంతర్జాతీయంగా కలకలం రేపింది. కరోనా మహమ్మారిని సమర్థవంతంగా నియంత్రించడంలో విఫలమైందని, అవసరమైన సంస్కరణలను అమలు చేయలేదని ఆరోపిస్తూ ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు అమెరికా ఆరోగ్య శాఖ వెల్లడించింది. ఇకపై ప్రపంచ ఆరోగ్య సంస్థకు వెళ్లే అన్ని రకాల నిధులను నిలిపివేస్తామని స్పష్టం చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంస్థ కార్యాలయాల్లో పని చేస్తున్న తమ దేశ సిబ్బందిని కూడా వెనక్కి పిలిపించినట్లు తెలిపింది. సంస్థకు సంబంధించిన సాంకేతిక కమిటీలు, వర్కింగ్ గ్రూపుల నుంచి కూడా పూర్తిగా తప్పుకుంటున్నామని అమెరికా అధికారులు పేర్కొన్నారు. అయితే అత్యవసర పరిస్థితుల్లో పరిమిత స్థాయిలో మాత్రమే సహకారం కొనసాగించే అవకాశం ఉందని తెలిపారు. రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత నుంచే ఈ సంస్థపై అసంతృప్తిని వ్యక్తం చేస్తూ వస్తున్న అమెరికా, ఇప్పుడు ఆ హెచ్చరికలను కార్యరూపం దాల్చ

## చెరువుగట్టులో బ్రహ్మోత్సవాలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు



**నల్గొండ:** చెరువుగట్టులో జనవరి 23 నుంచి 30 వరకు జరగనున్న శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా నల్గొండ జిల్లా పోలీసులు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. లక్షలాది మంది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో భద్రత, సౌకర్యాల పరంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా దాదాపు వెయ్యి మంది పోలీసు సిబ్బందిని బందోబస్తు విధుల్లో నియమించారు. ఆలయ పరిసరాలు, ఉత్సవ ప్రాంతం మొత్తం నిఘా కెమెరాల పర్యవేక్షణలో ఉండేలా ఏర్పాట్లు చేశారు. ఈ సీసీటీవీ వ్యవస్థను కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేశారు. అదనంగా ప్రత్యేక నిఘా బృందాలు, ముఖ గుర్తింపు సాంకేతికత, షీ టీమ్స్, సివిల్ డ్రెస్‌లో పోలీసులు విధుల్లో ఉండి దొంగతనాలు, గొలుసు దొంగతనాలు, ఈవ్‌టీజింగ్ వంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ట్రాఫిక్ రద్దీ నివారించేందుకు ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళికను అమలు చేస్తున్నారు. ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాలు, బారికేడ్లు, క్యూలైన్ వ్యవస్థలు, దిశానిర్దేశక బోర్డులు ఏర్పాటు చేశారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి సమీక్షించారు. భక్తులు పోలీసులకు సహకరించి, సూచనలు పాటిస్తే ఉత్సవాలు శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించవచ్చని అధికారులు కోరారు.

## దావోస్ వేదికగా మాటల యుద్ధం..




**దావోస్:** ప్రపంచ ఆర్థిక వేదికగా పేరుగాంచిన దావోస్ సమావేశాల్లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. గాజా శాంతి మండలిలో చేరాలంటూ కెనడాకు పంపిన ఆహ్వానాన్ని ఆయన అకస్మాత్తుగా వెనక్కి తీసుకున్నారు. ఈ విషయాన్ని ట్రంప్ స్వయంగా సామాజిక మాధ్యమాల ద్వారా వెల్లడించారు. గాజా శాంతి మండలి ప్రతిష్ఠాత్మకమైన వేదిక అని పేర్కొన్న ఆయన, కెనడా ప్రధాని చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దావోస్ సమావేశాల్లో కెనడా ప్రధాని మార్క్ కార్నీ అమెరికా గ్రీన్‌లాండ్ సుంకాలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బలమైన దేశాలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం నిర్ణయాలు తీసుకుంటున్నాయని విమర్శించారు. ఒకప్పుడు దేశాల మధ్య భాగస్వామ్య ఒప్పందాలు పరస్పర అభివృద్ధికి ఉపయోగపడేవని, ఇప్పుడు అవే ఆయుధాలుగా మారుతున్నాయని వ్యాఖ్యానించారు. ప్రపంచం సమైక్యత వైపు కాకుండా విభజన దిశగా వెళ్తోందని కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలతో అసంతృప్తి చెందిన ట్రంప్ కెనడాకు ఇచ్చిన ఆహ్వానాన్ని రద్దు చేశారు. అంతర్జాతీయ వాణిజ్య నియమాలను ఇష్టానుసారంగా అమలు చేస్తున్నారని కార్నీ చేసిన వ్యాఖ్యలు అమెరికా వైఖరిపై ప్రత్యక్ష విమర్శగా మారాయి. దీంతో ఇరు దేశాల మధ్య రాజకీయ ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. ప్రపంచ రాజకీయాల్లో ఈ పరిణామం కొత్త చర్చలకు దారితీస్తోంది.

## బెంగళూరు వాసులకు శుభవార్త..!




**బెంగళూరు:** బెంగళూరు నగరవాసులకు కర్ణాటక హైకోర్టు ఊరట కలిగించే కీలక తీర్పు వెలువరించింది. బెంగళూరు సహా రాష్ట్రవ్యాప్తంగా బైక్ టాక్సీలకు అనుమతి ఇస్తూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. దీంతో ప్రయాణికులకు సులభమైన రవాణా అందుబాటులోకి రానుండగా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మరింత పెరగనున్నాయి. ఇకపై బైక్ నడిపే యువకులు చట్టబద్ధంగా ప్రయాణికులను తరలించవచ్చని కోర్టు స్పష్టం చేసింది. మోటారు వాహన చట్టం ప్రకారం బైక్ టాక్సీలకు అనుమతులు ఇవ్వాలని కోర్టు స్పష్టం చేసింది. కొత్త దరఖాస్తులను స్వీకరించాలని డ్రైవింగ్ లైసెన్స్ వాహన స్థితి భద్రత ప్రమాణాలను పరిశీలించిన తర్వాతే అనుమతులు జారీ చేయాలని ఆదేశించింది. ప్రతి బైక్ తప్పనిసరిగా నమోదు చేయాలని కూడా పేర్కొంది. ఈ తీర్పుతో నగర రవాణా సమస్యలకు కొంతమేర ఉపశమనం లభిస్తుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## బి ఆర్ ఎస్ కార్యకర్త ముస్తఫా కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన గోలి సంతోష్



**గజ్వేల్ జనవరి 23 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రెండవ వార్డులో బిఆర్ఎస్ కార్యకర్త ముస్తఫా కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్, మానవసేవే మాధవసేవ అని వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా నిరుపేద కుటుంబాలకు నా వంతు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని, అన్నారు

## వాణినికేతన్ హైస్కూల్ లో ఘనంగా వసంత పంచమి వేడుకలు..



**ఇల్లంతకుంట,జనవరి 23 (మన వార్త ప్రతినిధి);**ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణినికేతన్ హైస్కూల్ లో శుక్రవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి.పాఠశాల ఆవరణలో సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు.చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.సరస్వతి దేవి కటాక్షంతో విద్యార్థులు ఉన్నత విద్యావంతులు కావాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి.ప్రిన్సిపాల్ శ్రీనిధి,ఉపాధ్యాయులు [illegible] తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## వీబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి

**-ఏఐసీసీ సెక్రటరీ (తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ) సచిన్ సవాంత్ జీ...**
**-సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి...**
**-గజ్వేల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి...**



**గజ్వేల్ జనవరి 23 మన వార్త ప్రతినిధి** కేంద్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి, మహాత్మాగాంధీ పేరును తొలగించిన విషయాలపై ఉద్యమ కార్యాచరణ లో భాగంగా శుక్రవారం రోజు గజ్వేల్ మండలం దాచారం గ్రామంలో ఏఐసీసీ సెక్రటరీ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సచిన్ సవాంత్ జీ, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డి ఉపాధి హామీ కార్మికులతో విధానసభ స్థాయి ఏర్పాటు చేశారు. కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజావేదిక విధానాలను అవలంబిస్తుందని విషయాల పైన, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని పేరు మార్చాలనే దుర్బుద్ధితో, వీబీ జీ రామ్ జీ అనే పేరుతో మార్పుతో పాటు, కేంద్రం ఇచ్చే నిధులను పూర్తిగా తొలగించి కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు ఇవ్వాలని, లేబర్ కోడ్లను రద్దు చేయాలని, గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీల, కార్మికుల హక్కులను, వ్యవసాయానికి అనుబంధంగా ఉండే పనులను తొలగించడంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా రద్దు చేయాలని ఒక కుటిల ప్రయత్నం జరుగుతుంది. దేశంలో అనేక రాష్ట్రాలలో గిరిజనులు, కార్మికుల ఉపాధి లేక విదేశాలకు వలస వెళుతున్న సందర్భంలో యూపీఏ ప్రభుత్వం దేశంలో ఉన్న అనేక మందికి ఉపాధి కల్పించాలని ఉద్దేశంతోటే కామన్ మినిమం ప్రోగ్రాం లో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని పూర్తిగా రద్దు చేయాలని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కుటిల ప్రయత్నం చేస్తుంది. దీన్ని వ్యతిరేకిస్తూ గ్రామంలోని ఉపాధి కార్మికులతో వ్యవసాయల రైతులతో సమావేశం నిర్వహించి వారికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, దాచారం గ్రామ సర్పంచ్ చేతిరెడ్డి చెన్నారెడ్డి, గజ్వేల్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు అశోక్ రెడ్డి, దిలాల్ పూర్ సర్పంచ్ వెంకట్ రెడ్డి, దాచారం గ్రామ ఉపసర్పంచ్ ఊర్మిళ యాదగిరి, గజ్వేల్ మండల అధ్యక్షుడు, వర్గల్ మండల అధ్యక్షుడు, వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ వేసిన ముగ్గులను ఆదర్శంగా తీసుకొని చిత్రలేఖనం చేసిన విద్యార్థి కృషి అభినందనీయం

**-శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ సభ్యులు బండ్ల స్వామి...**



**గజ్వేల్ జనవరి 23 మన వార్త ప్రతినిధి** అమ్మ వేసిన ముగ్గులను చూస్తూ ఆదర్శంగా తీసుకొని చిత్రలేఖనము వేసిన ఎద్దు ప్రవీణ్ జాతీయస్థాయిలో అవార్డు పొందడం అభినందనీయమని మన పాఠశాలకు గర్వకారణమని శ్రేయోభిలాషి సేవా ట్రస్టు సభ్యులు బండ్ల స్వామి అన్నారు. శుక్రవారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ఆర్ అండ్ కాలనీ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో చదువుతున్న ఎర్రవల్లి గ్రామానికి చెందిన ఎద్దు పవన్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి తన కళ్ళతో ప్రాణం పోసి సజీవరూపం చేపిచ్చి అద్భుతంగా చిత్రాలు వేశారని ఆయన అన్నారు.చిత్రలేఖనం అంటే ఒక ఉపరితలంపై తమ మనోమస్తిష్క భావాలను ఆలోచనలను ఆవిష్కరింపజేసే కళ అనీ,మొబైల్ ఫోన్ కు అంకితమైన నేటి సమాజంలో విద్యార్థులను చిత్రలేఖనం వైపు ప్రోత్సహించినట్లయితే వారి భావవ్యక్తీకరణ మరియు సృజనాత్మకతను పెంపొందించడంతోపాటు వారి మానసిక ఉల్లాసానికి కూడా దోహదపడుతుందని తెలిపారు. వారు జాతీయ స్థాయిలో జరిగే చిత్రలేఖన పోటీలో రాణించాలని మా శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ తరపున 5000 రూపాయల చిరు ఆర్థిక నగదు సహకారం అందిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరీముద్దీన్, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొని విద్యార్థి పవన్ ను అభినందించారు.

## మధిర లో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**మధిర జనవరి23( మన వార్త):** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, డైనమిక్ యంగ్ లీడర్, ఎపి రాష్ట్ర ఐటి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఈరోజు స్థానిక టిడిపి కార్యాలయంలో ఘనంగా జరిగాయి. టిడిపి నాయకులు, కార్యకర్తల సమక్షంలో, ఖమ్మం పార్లమెంటరీ టిడిపి కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ రామనాథం మాట్లాడుతూ యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర పేరుతో ఎపి లో సుమారు 4వేల కిలోమీటర్లు పర్యటించి ఎక్కడికక్కడ ప్రజాసమస్యలు తెలుసుకుంటూ అశేష ప్రజాదరణ పొందారని, తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారంలోకి రావడానికి ఆయన చేసిన పాదయాత్ర కూడా ఎంతగానో దోహదపడిందని తెలిపారు. ఉన్నత విద్యావంతుడైన లోకేష్ సారథ్యంలో ఐటి రంగం ఆంధ్ర ప్రదేశ్ లో కొత్త పుంతలు తొక్కిందని, ప్రతిష్ఠాత్మక, దిగ్గజ ఐటి కంపెనీలు తమ కార్యాలయాలను విశాఖపట్నంలో నెలకొల్పటంలో లోకేష్ చేసిన కృషిని రామనాథం కొనియాడారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు మధిర ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు, బాలింతలకు పండ్లు పంచిపెట్టారు.

## మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది...



**మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్...**

**రామాయంపేట జనవరి 23 ( మన వార్త ప్రతినిధి )** మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ అన్నారు, రామాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు శుక్రవారం రామాయంపేట తహసిల్దార్ రజనీకుమారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని 40 మంది లబ్ధిదారులకు 33 కళ్యాణ లక్ష్మి, 7 షాదీ ముబారక్ చెక్కులకు సంబంధించిన మొత్తం 40 లక్షల,4 వేల 640 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరామ ప్రభుత్వం ఇది ప్రజా ప్రభుత్వమని, రామయంపేట మున్సిపాలిటీ తో పాటు మండలాన్ని మెదక్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడం జరుగుతుందని అభివృద్ధి సంక్షేమ సేవా కార్యక్రమాల్లో ముందు ఉంచడం జరుగుతుందని ఆయన తెలిపారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ కార్యదర్శి సుప్రభాత రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, గజవాడ నాగరాజు, దేమే యాదగిరి. చింతల స్వామి, సర్పంచ్ ల పోరం అధ్యక్షుడు రామకృష్ణయ్య, స్రవంతి రాజేందర్ గుప్తా, ఎస్ రవి,ఎన్ పౌలు, టీ సత్యనారాయణ. వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు




**గజ్వేల్ జనవరి 23, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా వసంత పంచమి వదుకలు జరిగాయి పాఠశాలల్లో పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బ్యాగారి ప్రభాకర్ ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, సెక్రెటరీ కుమార స్వామి, ప్రధానోపాధ్యాయులు మల్లేశం నిజామొద్దీన్ పాల్గొని పిల్లల చేత అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించేలా సరస్వతీ అమ్మవారి కటాక్షం ఉండాలని కోరుతూ ఈ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి...



**సర్పంచ్ తాలూకా మహేశ్వరీ సాయిబాబా....**

**చేగుంట జనవరి 23,( మన వార్త ప్రతినిధి )**చేగుంట మండలం చందాయిపేట్ గ్రామం లో ఓటర్ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు ఊర్మిళ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ తాలూకా మహేశ్వరీ సాయిబాబా, ఉపసర్పంచ్ నగేష్ గుప్తా, సెక్రటరీ కృష్ణ, విద్యార్థుల చేత ఓటర్ల ప్రతిజ్ఞ నిర్వహించారు, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని,ఎటువంటి ప్రభావాలకు,లోను కాకుండా, కుల, మత,వర్గ, భాష భేదాలు లేకుండా, ప్రశాంత వాతావరణంలో రాజ్యాంగం మనకు కల్పించిన హక్కుగా భావించి అందరూ వినియోగించుకోవాలన్నారు అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళ, సర్పంచ్ మహేశ్వరీ సాయిబాబా, ఉపసర్పంచ్ పబ్బ నగేష్ గుప్తా, పంచాయతీ సెక్రటరీ కృష్ణ, పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఫీల్డ్ అసిస్టెంట్ బుడ్డ ప్రదీప్, అంగన్వాడీ టీచర్, ఆశవర్కర్ లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వడ్లూరు గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు




**పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ...**

**బెజ్జంకి, జనవరి 23(మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని వడ్లూరు గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా బెజ్జంకి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ మెంబర్స్ చెన్నాడి సుధాకర్ రెడ్డి,అన్నాడి ఆనంతరెడ్డి, రాసూరి మల్లికార్జున్ విద్యార్థులకు నోట్ బుక్స్ ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందస్తుగా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వసంత పంచమి శుభాకాంక్షలు తెలిపి,వసంత పంచమి రోజున సరస్వతి దేవి జన్మించిన రోజుగా భావిస్తారని,అందుకే ఈరోజు ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉందని,సరస్వతి దేవి ఆశీస్సులతో,విద్య,జ్ఞానం, విజయం నిత్యం మీ వెంట నడవాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులి రమేష గౌడ్ జెడ్ పి హెచ్ ఎస్ వడ్లూర్ బేగంపేట పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు గోపి కృష్ణ, ఎం పి పి సి వడ్లూర్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ ,ఉపాధ్యాయురాలు రూప,పులి సంతోష్, కుక్కల రాములు ఉప సర్పంచ్ బెజ్జంకి మరియ అనిల్ కుమార్, వార్డు సభ్యులు మంకాల స్వామి ,పులి శ్రీకాంత్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పి ఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల అండ్ కళాశాలలో జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు





**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) జనవరి 23**సిరికొండ మండల కేంద్రంలో గల పీ యం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల&కళాశాలలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులకు ఓటు హక్కు విలువ, ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరితో ఓటరు ప్రతిజ్ఞ చేయించడమైంది.ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని,ఎలాంటి భయభ్రాంతులు లేకుండా, లంచాలకు లొంగకుండా స్వేచ్ఛాయుతంగా ఓటు వేయాలని ప్రతిజ్ఞ చేయించారు.అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన అర్హులైన విద్యార్థులకు ఓటర్ ఐడీ కార్డు కోసం ఆన్‌లైన్‌లో అప్లికేషన్ ప్రక్రియను వివరించడం జరిగింది.ఇది విద్యార్థుల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపిందని ఉపాధ్యాయులు తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ,ఓటు అనేది మన ప్రజాస్వామ్యానికి పునాది. యువత తొలిసారిగా ఓటు హక్కు వినియోగించుకునే ముందు దాని విలువ తెలుసుకోవడం అత్యంత అవసరం"అని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో పౌర చైతన్యం, ప్రజాస్వామ్య విలువలు పెంపొందించడంలో ఎంతో దోహదపడతాయని ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి తెలిపారు.

## చందంపేటలో వసంత పంచమి వేడుకలు...



**చిన్న శంకరంపేట జనవరి 23 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం చందంపేట గ్రామంలోని మూడు అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులతో పెద్దమ్మ ఆలయంలో సూపర్వైజర్ అంజమ్మ సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు వసంత పంచమిని పురస్కరించుకొని 30 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వసంత పంచమి రోజు సరస్వతి మాత పుట్టినరోజు సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వసంత పంచమి రోజు అక్షరాభ్యాసం నిర్వహిస్తే విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని నమ్మకంతో ఈ వసంత పంచమి రోజు చాలామంది చిన్నారులకు అక్షరభ్యాసం నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్సింలు వార్డు సభ్యులు భూపాల్, రామకృష్ణ, స్వామి, మౌనిక లావణ్య గౌతమి, అంగన్వాడి టీచర్లు స్వప్న ,జ్యోతి, భవాని, పిల్లల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎంఈఎస్ కాలనీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు శుభారంభం

**–కాలనీ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు అభినందనీయం : కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్...**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, జనవరి 23 మన వార్త :** అల్వాల్ సర్కిల్ పరిధిలోని 191 డివిజన్ మచ్చ బొల్లారం గల ఎంఈఎస్ కాలనీలో బుధవారం అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనులను అధికారికంగా ప్రారంభించారు.



కాలనీవాసుల సొంత నిధులతో చేపట్టిన ఈ అభివృద్ధి పనులకు కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ శుభారంభం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ మాట్లాడుతూ, కాలనీవాసుల భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు ముందుకు సాగడం ఆనందకరమని పేర్కొన్నారు. డ్రైనేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఈ యు జి డి పనులు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. కాలనీలో పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణకు ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుందని అన్నారు. యు జి డి పనులు పూర్తయిన అనంతరం కాలనీలో సీసీ రోడ్ల మంజూరుకు సహకరించాలని ఈ సందర్భంగా కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు సహకారంతో సీసీ రోడ్ల పనులు మంజూరు అయ్యేలా తన వంతు పూర్తి ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అధ్యక్షుడు కె. చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రాజీ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్, కార్యనిర్వాహక సభ్యులు బాల్ రెడ్డి, సుబ్బారావు, ఖజాంచి కృష్ణమూర్తి, సభ్యులు రవీందర్ రెడ్డి, రంగా రెడ్డి, లక్ష్మారెడ్డి, ప్రతాప్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, నవీన్, కొండల్ రెడ్డి, వెంకటేష్, లడ్డూ పటేల్, సుదర్శన్, డిడ్ల స్వామి, సంతోష్ సాగర్, ప్రసన్న సుందీప్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, విష్ణు, కెసిఆర్, నర్సింగ్ తదితర సీనియర్ కాంగ్రెస్ నాయకులు హాజరై అభివృద్ధి కార్యక్రమానికి తమ మద్దతు తెలిపారు. జోనల్ కమిషనర్‌తో అభివృద్ధి అంశాలపై చర్చ అదే రోజు అనంతరం, డివిజన్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, రాబోయే ప్రాజెక్టులపై చర్చించేందుకు కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్, మల్కాజ్‌గిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో డివిజన్‌కు సంబంధించిన పలు అభివృద్ధి పనులకు అదనపు అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు వేగవంతం చేయడంలో అధికారుల సహకారం అవసరమని కార్పొరేటర్ పేర్కొన్నారు. ప్రజాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతాం ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, డివిజన్ 133 ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తానని కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ స్పష్టం చేశారు. మౌలిక వసతుల అభివృద్ధితో పాటు పరిశుభ్రత, రోడ్లు, డ్రైనేజ్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.

## అంగన్వాడి సెంటర్లో గర్భిణీలకు శ్రీమంతం



**గజ్వేల్ జనవరి 23, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో రెండవ అంగన్వాడి సెంటర్లో శుక్రవారం సామూహిక గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాలిగామ గ్రామ సర్పంచ్ తాళ్ల సునీత ఆంజనేయులు గౌడ్ హాజరయ్యారు గుడిసె శ్యామల చింతకింది జ్యోతి శ్రీమంతం అనంతరం ఆరు నెలలు నిండిన ఎక్క శ్రేయాన్ పిల్లలకు అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ .గర్భిణీలకు బాలింతలకు తల్లులకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పౌష్టిక్ ఆహారం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు శాంతం రాదా కాశమైన నరసవ్వ వివో లీడర్ సులోచన అంగన్వాడి టీచర్ సునీత ఆయామ్మ ఐలమ్మ గర్భిణీలు బాలింతలు తల్లులు పాల్గొన్నారు

## గజ్వేల్ ఉమెన్ ఎఫ్‌పీసీ కార్యకలాపాలపై సెర్ప్ అధికారుల సమీక్ష



**గజ్వేల్ జనవరి 23, మన వార్త ప్రతినిధి** గజ్వేల్ ఉమెన్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి సెర్ప్ సీనియర్ మేనేజర్ డి. కల్పనా (ఇందిరా మహిళా శక్తి  ఐఎంఎస్), సెర్ప్ సిబ్బంది యు. వీరేశం, మార్కెటింగ్ పీఎంయూ వి. యశ్వంత్ ఎఫ్‌పీసీని సందర్శించారు ఈ సందర్భంగా ఎఫ్‌పీసీలో జరుగుతున్న పుస్తక నిర్వహణ, లావాదేవీలు, ఆర్థిక వ్యవహారాలు, అలాగే సంస్థ చేపడుతున్న వివిధ కార్యకలాపాలపై వారు క్షుణ్ణంగా అడిగి తెలుసుకుని పత్రాలను పరిశీలించారు. ఎఫ్‌పీసీ నిర్వహణ విధానం సక్రమంగా ఉందని అభినందించారు ఈ సమావేశంలో ఏపీఎం ఎ. కిషన్ , సీసీ నాగరాజు , సీసీ నిర్మల, ఎఫ్‌పీసీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సభ్యులు పాల్గొన్నారు. ఎఫ్‌పీసీ చైర్‌పర్సన్ డి. స్వప్న, వైస్ చైర్‌పర్సన్ ఎన్. కవిత, ఎఫ్‌పీసీ సీఈఓ వి. రవీంద్ర చారి, అకౌంటెంట్ వై. కరుణాకర్ పాల్గొని సంస్థ కార్యకలాపాలపై వివరాలు తెలియజేశారు. అదేవిధంగా గ్రామ సమాఖ్య నుండి వివో ఏలు అధ్యక్షురాలు కూడా సమావేశంలో పాల్గొని తమ సహకారాన్ని తెలిపారు. ఈ సమావేశం ద్వారా ఎఫ్‌పీసీని మరింత బలోపేతం చేయడానికి అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందినట్లు నిర్వాహకులు తెలిపారు.

## రాజీవ్ గాంధీ నగర్, ఇంద్రానగర్‌లో డ్రైనేజీకు అడ్డుగా ఉన్న అక్రమ కట్టడాల తొలగింపునకు వినతి

**–హైడ్రా కమిషనర్‌ను కలిసిన అనిల్ కిశోర్ గౌడ్...**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా జనవరి 23 మన వార్త :** రాజీవ్ గాంధీ నగర్, ఇంద్రానగర్ ప్రాంతాల్లో డ్రైనేజ్ వ్యవస్థకు మరియు వరద ప్రవాహానికి తీవ్ర అడ్డంకిగా మారిన అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని




కోరుతూ హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని అనిల్ కిశోర్ గౌడ్ ఆధ్వర్యంలో నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ వినతి కార్యక్రమాన్ని చేపట్టినట్లు అనిల్ కిశోర్ గౌడ్ తెలిపారు. డ్రైనేజ్ నాలాలపై అక్రమ నిర్మాణాల కారణంగా వర్షాకాలంలో వరద ముప్పు పెరుగుతోందని, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రాంతాల్లో సహజ జల ప్రవాహానికి అడ్డుగా ఉన్న అక్రమ కట్టడాల వల్ల తరచూ నీరు నిలిచిపోవడం, మురుగు నీరు రోడ్లపైకి రావడం జరుగుతోందని వివరించారు. ప్రజల భద్రత, ఆస్తి నష్టం నివారణ దృష్ట్యా వెంటనే చర్యలు తీసుకుని అక్రమ నిర్మాణాలను తొలగించాలని వినతి పత్రం ద్వారా కోరారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందిస్తూ, సమస్యను పరిశీలించి నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొహిన్, విజయశేఖర్, రాకేష్ తదితరులు పాల్గొని వినతికి మద్దతు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచనలతో అభివృద్ధి, భద్రతకు భంగం కలగనీయకుండా నిరంతరం కృషి చేస్తామని అనిల్ కిశోర్ గౌడ్ పేర్కొన్నారు.

## శ్రీవాణి హైస్కూల్లో ఘనంగా అక్షరాభ్యాసాలు, సామూహిక కుంకుమార్చన..



**–చిన్నారుల తొలి అడుగులకు ఆధ్యాత్మిక వాతావరణంలో ఆరంభం..**

**ఇల్లంతకుంట, జనవరి 23 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ వాణి హైస్కూల్లో గురువారం అక్షరాభ్యాసాలు, సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు విద్యాభ్యాసానికి తొలి అడుగులు వేసే ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కొయ్యడ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యాభ్యాసానికి అక్షరాభ్యాసమే పునాది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గణగోని శ్రీకాంత్, కిరణ్మయి, పాఠశాల ఉపాధ్యాయులు శిల్ప, సుష్మ, మౌనిక, లావణ్య, రేష్మ, తిరుమల, బాబు, రాజు, శ్రీలత, స్వప్న, కరుణ, రవళి, విజయలక్ష్మి, రేణుక, రమ్య, రజిత, శ్రీనివాస్ తదితరులు పాల్గొనగా, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భద్రాచలంలో రామదాసు 393వ జయంతి వాగ్గేయకారోత్సవాలు ఘనంగా ప్రారంభం

**– భక్తి సంగీతంతో భద్రాచల రామాలయం మార్మోగింది: రామదాసు 393వ జయంతి ఉత్సవాలు ప్రారంభం...**





**భద్రాచలం, జనవరి 23 (మన వార్త ప్రతినిధి).** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఆలయ నిర్మాత, మహా రామభక్తుడు కంచెర్ల గోపన్నగా ప్రసిద్ధి చెందిన భక్త రామదాసు 393వ జయంతిని పురస్కరించుకుని ఐదు రోజుల పాటు నిర్వహించనున్న వాగ్గేయకారోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. జనవరి 23 నుంచి 27వ తేదీ వరకు ఈ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు దేవస్థాన అధికారులు తెలిపారు. శ్రీరామ సేవకే తన జీవితాన్ని అంకితం చేసిన భక్త రామదాసు రచించిన అనేక కీర్తనలు, రామభక్తిని ప్రబోధించే పద్యాలు నేటికీ భక్తుల హృదయాలను హత్తుకుంటున్నాయని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కే. దామోదర్ రావు పేర్కొన్నారు. భద్రాచలాన్ని దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన తీర్థయాత్రా కేంద్రంగా తీర్చిదిద్దడంలో భక్త రామదాసు చేసిన త్యాగం, సేవలే ప్రధాన పాత్ర పోషించాయని ఆయన తెలిపారు. వాగ్గేయకారోత్సవాల మొదటి రోజు ఉదయం ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, గిరిప్రదక్షిణతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం చిత్రకూట మండపంలో నిర్వహించిన సంగీత కార్యక్రమాల్లో "అదిగో భద్రాద్రి... గౌతమి ఇదిగో చూడండి....", "నన్నెట్లు రక్షిందెవో....", "పాహిమాం శ్రీరామ...", "గరుడ గమన రారా..." వంటి ప్రసిద్ధ రామదాసు కీర్తనలతో భక్తి అలల్లో లీనమై భక్తులు ఆధ్యాత్మికానందం పొందారు. ఈ సందర్భంగా దేవస్థాన రామాయణ పారాయణదారు రచించిన "సచిత్ర భక్త రామదాసు" అనే గ్రంథాన్ని భక్త రామదాసు 393వ జయంతిని పురస్కరించుకుని చిత్రకూట మండపంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి కే. దామోదర్ రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు, ప్రముఖులు కృష్ణమోహన్, విద్వాన్ మల్లాది సూరిబాబు, మల్లాది బ్రదర్స్ తదితరులు పాల్గొని కార్యక్రమానికి విశేష శోభను చేకూర్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వాగ్గేయకారోత్సవాలను విజయవంతం చేశారు.

## నేతాజీకి భద్రాచలంలో ఘన నివాళులు



**భద్రాచలం, జనవరి 23, ( మన వార్త ప్రతినిధి).** "అసమాన సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపకుడు, జయంతి తప్ప వర్ధంతి లేని మహానాయకుడు మన నేతాజీ సుభాష్ చంద్రబోస్" అనే నినాదంతో భారత స్వాతంత్ర్య సంగ్రామ వీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు భద్రాచలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. భద్రాచలం తాతగుడి సెంటర్‌లో ఉన్న నేతాజీ విగ్రహానికి కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతాజీ జీవితం, ఆయన ఆదర్శాలు, దేశానికి చేసిన సేవలను సంఘ సభ్యులు స్మరించుకున్నారు. కార్యక్రమంలో మాట్లాడిన సంఘ నాయకులు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ గాఢమైన దేశభక్తి, అదమ్యమైన సంకల్పశక్తి నేటి యువతకు శాశ్వత ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. 'జై హింద్' అనే నినాదాన్ని దేశానికి అందించిన అసమాన యోధుడైన నేతాజీని ప్రతి భారతీయుడు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని వారు పేర్కొన్నారు. "తుమ్ ముఝే ఖూన్ దో, మై తుమ్హే ఆజాదీ దూంగా" అనే ఆయన పిలుపు దేశమంతటా స్వాతంత్ర్య జ్వాలలను రగిలించిందని, స్వాతంత్ర్య పోరాటంలో ఆయన పాత్ర అమూల్యమని వివరించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు జాతీయ భావైక్యత, సేవాభావనను మరింత బలపరచుకునేలా కృషి చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. సమాజంలో దేశభక్తి భావనను పునరుజ్జీవింపచేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

## విద్యార్థులు భవిష్యత్తు ఉన్నత స్థాయిలో ఎదగడానికి తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరం



**కల్వకుర్తిజనవరి 23 మన వార్త ప్రతినిధి.** ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాంరెడ్డి ఆధ్వర్యంలో తల్లిదండ్రుల అధ్యాపకుల ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామిరెడ్డి మాట్లాడుతూ. విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధి ఉన్నత స్థాయిలో ఎదగడానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో కీలకం.. పిల్లలకు క్రమశిక్షణతో కూడిన చదువు అలవాటు చేస్తేనే వారు విజయాన్ని సాధిస్తారని విద్యార్థుల లోపలి ప్రతిభను వెలికి తీయడంలోతల్లిదండ్రుల పర్యవేక్షణ. చాలా అవసరం ఇలాంటి మీటింగులు విద్యార్థుల అభివృద్ధి దిశగా ముందడుగు వేయడానికి దోహదం చేస్తాయి అంటూ ఈ సమావేశం ద్వారా విద్యార్థుల చదువు లోని ప్రగతి ఎదుర్కొంటున్న సవాళ్లు భవిష్యత్తు అవకాశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు సుగుణమ్మ, ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన సంగాయపల్లి సర్పంచ్ గంగాధర్...



**చిన్న శంకరంపేట జనవరి 23 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం సంగయ్య పల్లి గ్రామ సర్పంచ్ గంగాధర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు, గ్రామపంచాయతీ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన గంగాధర్ తో పాటు ఆరుగురు వార్డు సభ్యులు కృష్ణ కుమార్ నాగరాజు ప్రభాకర్ యాదగిరి నవీన్ లు ఎన్నికల్లో గెలుపొందారు, నేడు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా సర్పంచ్ గంగాధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగిందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ సహకారంతో గ్రామాన్ని అని రంగాలలో అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు, గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ నిధులు కేటాయించాలని కోరారు, ఈ కార్యక్రమంలో సంగయిపల్లి సర్పంచ్ గంగాధర్, మాందాపూర్ తాండ సర్పంచ్ అశోక్ నాయక్, తో పాటు తోట కృష్ణ, కర్నే కుమార్, నాగరాజు, ప్రభాకర్, యాదగిరి, నవీన్, రాజిరెడ్డి, మనోజ్ కుమార్, తిగుళ్ల బిక్షపతి, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు

## మల్కాజ్‌గిరి డివిజన్ ఆర్డీవో కార్యాలయం అల్వాల్‌కు మార్పు



**–ప్రజలకు మరింత చేరువగా రెవెన్యూ సేవలు...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనవరి 23 మన వార్త:** ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మల్కాజ్‌గిరి డివిజన్‌కు సంబంధించిన రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్డీఓ కార్యాలయాన్ని వాయుపురి కాలనీ, నేరెడ్‌మెట్ నుంచి అల్వాల్ ఫాదర్ బాలయ్య నగర్ కాలనీలోని ప్రస్తుత తహసీల్దార్ కార్యాలయ భవనంలోని మొదటి అంతస్తుకు శుక్రవారం అధికారికంగా మార్చారు. ఇప్పటివరకు నేరెడ్‌మెట్‌లో కొనసాగిన ఆర్డీఓ కార్యాలయం మార్పుతో అల్వాల్, నేరెడ్‌మెట్, మల్కాజ్‌గిరి పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత సులభంగా, వేగంగా అందనున్నాయని అధికారులు తెలిపారు. ఆర్డీఓ కార్యాలయం అల్వాల్‌కు మారడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, రైతులు, ఉద్యోగులు తమ పనుల కోసం దూరప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సమీపంలోనే సేవలు పొందగలుగుతున్నామని తెలిపారు. ఈ మార్పు అల్వాల్ ప్రాంత అభివృద్ధికి తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు.

## శ్రీ సరస్వతీ విద్యానికేతన్‌లో వసంత పంచమి ఉత్సవం



**భద్రాద్రి కొత్తగూడెం, చర్ల. జనవరి 23.(మన వార్త ప్రతినిధి).**వసంత పంచమి సందర్భంగా శ్రీసరస్వతీ విద్యానికేతన్ యాజమాన్యం ఆధ్వర్యంలో చర్ల పాఠశాల ప్రాంగణంలో వసంత పంచమి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జ్ఞానం, విద్యాభివృద్ధి, ఉన్నత చదువులకు శ్రీ సరస్వతీ దేవి సంపూర్ణ అనుగ్రహం కలగాలని కోరుతూ సరస్వతి దేవి పూజ, సరస్వతి దేవి హోమాన్ని విద్యార్థినీ-విద్యార్థులచే స్వయంగా నిర్వహింపజేశారు. ఈ వసంత పంచమిని 'శ్రీ పంచమి'గా కూడా పిలుస్తారని, ఈ రోజునే సరస్వతీ దేవి అవతరించిందని పండితులు పేర్కొన్నారని తెలిపారు. విద్యార్థులు ఈ రోజున జ్ఞానదాయినైన వాగ్దేవిని ఆరాధించి విద్యారంభం, అక్షరాభ్యాసం చేయాలని బ్రహ్మవైవర్త పురాణంలో ప్రస్తావించబడిందని వివరించారు. శాంతమూర్తియైన సరస్వతీ దేవి ఒక చేతిలో వీణను, మరో చేతిలో పుస్తకం, జపమాల, అభయముద్రలను ధరించిన రూపం విద్య, జ్ఞానం, బుద్ధికి ప్రతీకగా నిలుస్తుందని, ఆమె కరుణ వల్లనే విద్యాప్రాప్తి, జ్ఞానప్రాప్తి కలుగుతాయని సంస్థ డైరెక్టర్ లిఖిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ-విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, పాఠశాల సిబ్బంది పాల్గొని వసంత పంచమి ఉత్సవాలను విజయవంతం చేశారు.

## వల్లంపట్ల కేరళ మోడల్ స్కూల్లో ఘనంగా నేతాజీ జయంతి...

**-విద్యార్థుల్లో దేశభక్తి స్ఫూర్తి నింపిన కార్యక్రమం...**

**ఇల్లంతకుంట (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలంలోని వల్లంపట్ల కేరళ మోడల్ స్కూల్లో కరస్పాండెంట్ శ్రీరాముల శ్రీధర్ ఆధ్వర్యంలో శుక్రవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశ స్వాతంత్ర్య సాధనలో పోషించిన కీలక పాత్రను,ఆయన చూపిన ధైర్యం,త్యాగాలు,దేశభక్తి భావాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు కూడా నేతాజీ నినాదాలను ఉత్సాహంగా నినదిస్తూ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి,క్రమశిక్షణ,సేవాభావం మరింత పెంపొందుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



## ఆర్‌కే పురం ఫ్లైఓవర్ అలైన్‌మెంట్‌పై సమీక్ష

**-జీహెచ్ఎంసి అధికారులతో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమావేశం...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనవరి 23 మన వార్త :**మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి జీహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆర్‌కే పురం ఫ్లైఓవర్ రీ□అలైన్‌మెంట్ అంశంపై కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఫ్లైఓవర్ నిర్మాణంలో ప్రతిపాదిత రీ□అలైన్‌మెంట్ వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, స్థానికుల ఇబ్బందుల నివారణ వంటి అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ఆర్‌కే పురం ఫ్లైఓవర్‌ను రీ□అలైన్‌మెంట్ చేయడం వల్ల పరిసర ప్రాంతాలైన పల్లవి విల్లా అపార్ట్‌మెంట్ వాసులు, స్థానిక దుకాణదారులు, అలాగే ఆర్మీ డిఫెన్స్ ల్యాండ్ పరిధిలో నివసిస్తున్న పేద ప్రజలకు గణనీయమైన మేలు జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం ప్రతిపాదిత అలైన్‌మెంట్ కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని పేర్కొంటూ, వాటిని దృష్టిలో ఉంచుకుని మార్పులు చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజల ప్రయోజనాలే ప్రధాన లక్ష్యంగా ఫ్లైఓవర్ రీ□అలైన్‌మెంట్ చేపట్టాలని, నిర్మాణ సమయంలో కూడా స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. ముఖ్యంగా ట్రాఫిక్ రద్దీ తగ్గేలా, వాణిజ్య కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా, పాదచారులు మరియు వాహనదారుల భద్రతకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా డిజైన్‌ను పునఃపరిశీలించాలని వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన జీహెచ్ఎంసి ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు, ఎమ్మెల్యే సూచనలను సానుకూలంగా పరిగణలోకి తీసుకుంటామని, సమస్యను సాంకేతికంగా సమీక్షించి అవసరమైన మార్పులు, చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రజలకు మేలు చేకూర్చే విధంగా నిర్ణయాలు తీసుకుంటామని వారు తెలిపారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసి ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ శ్రీ భాస్కర్ రెడ్డి, సూపరింటెండింగ్ ఇంజనీర్ రోహిణి, డిప్యూటీ ఇంజనీర్ రేణుక, అసిస్టెంట్ ఇంజనీర్‌లు వెంకట్ రెడ్డి, సుజిత్లతో పాటు, స్థానిక కాలనీ వాసులు బి.టి. శ్రీనివాస్, సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. వారు కూడా తమ ప్రాంతంలో ఎదురవుతున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి, ఫ్లైఓవర్ రీ□అలైన్‌మెంట్ ద్వారా శాశ్వత పరిష్కారం కోరారు. ఆర్‌కే పురం ఫ్లైఓవర్ రీ□అలైన్‌మెంట్‌పై జరిగిన ఈ సమీక్ష సమావేశం, ప్రజల సమస్యలకు పరిష్కారం దిశగా ఒక కీలక ముందడుగుగా స్థానికులు అభిప్రాయపడ్డారు.



## ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు...

**చిన్న శంకరంపేట జనవరి 23 ( మన వార్త ప్రతినిధి)** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు చిన్న శంకరంపేట మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ కంచర్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ బిజెపి మండల అధ్యక్షులు రాజులు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర సమరయోధులను జైహింద్ నినాదంతో ప్రజలను ఉత్తేజ పరిచారని, దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహా గొప్ప వ్యక్తి అని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు, ఘనంగా నిర్వహించడం జరిగింది స్వాతంత్ర ఉద్యమాన్ని ఉరవత లోగించి అహింస మార్గం కాకుండా పోరాటంతోనే స్వాతంత్రం వస్తుందని నమ్మి పోరాటాలను ప్రారంభించిన గొప్ప వ్యక్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని, బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా ఆజాద్ హింద్ అనే సంస్థను స్థాపించి జైహింద్ అనే నినాదం తీసుకువచ్చి జపాన్, రష్యా, సింగపూర్, వంటి దేశాలలో తిరిగి అక్కడి జైల్లో ఉన్న భారతీయులను తీసుకువచ్చి అజాద్ హింద్ అనే సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ బిజెపి మండల అధ్యక్షులు రాజు, వెంకట్ గౌడ్, బలరాంరెడ్డి, శ్రీమన్నారాయణ, అశోక్, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.



## జంగంరెడ్డిపల్లి అంగన్వాడిలో ఘనంగా వసంత పంచమి వేడుకలు...



**-అక్షరాభ్యాసం,యూనిఫామ్స్ పంపిణీ,గ్రామపాలకవర్గానికి సన్మానం...**

**ఇల్లంతకుంట,జనవరి 23 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలం జంగంరెడ్డిపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారులు విద్యాభ్యాసానికి తొలి అడుగులు వేస్తూ అక్షరాలు నేర్చుకునే కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా అంగన్వాడి విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చేశారు. అదేవిధంగా గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న గ్రామపంచాయతీ పాలకవర్గానికి చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వర్ష,ఆయా రేణుక,ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులు శంకర్,శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ పందుగ సునీత,తిరుపతి,ఉపసర్పంచ్ మల్లమారి శ్రీనివాస్, వార్డు సభ్యులు కుమ్మరవేణి వెంకన్న,కీర్తి,సాయి,పందుగ సాహితి,విలాసాగరం మాధవి,స్కూల్ చైర్మన్ వోల్లాల జమునతో పాటు గ్రామ ప్రజలు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని



**-జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు...**

**సిద్దిపేట జిల్లా, జనవరి 23, మన వార్త ప్రతినిధి** మున్సిపల్ ఎన్నికలకు త్వరలో షెడ్యూల్ రానున్న నేపథ్యంలో శుక్రవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆమె మాట్లాడుతూ త్వరలోనే మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కానున్నందున ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగానిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని అన్నారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ దిశగా ఇప్పటికే జిల్లాల్లో తగు ఏర్పాట్లను, ఎన్నికల సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ఓటరు జాబితాను కూడా ప్రచురించడం జరిగిందని ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ ఎన్నికలను నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ జిల్లాలోని హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల, గజ్వేల్ మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు జిల్లా అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలను యధావిధిగా అమలు చేసి మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రేట్ ఏవో రాజ్ కుమార్, హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల, గజ్వేల్ మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ లో ఘనంగా నేతాజీ 129 వ జయంతి వేడుకలు



**ముస్తాబాద్ మన వార్త జనవరి 23** ముస్తాబాద్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ 129 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో- కన్వీనర్ కనిమేని చక్రధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లా బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఓరగంటి తిరుపతి, పెద్ది గారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## సమాజ హితమే వనవాసీ లక్ష్యం: తాడేపల్లి శివరామకృష్ణ




**భద్రాద్రి కొత్తగూడెం, చర్ల, జనవరి 23. ( మన వార్త ప్రతినిధి).**సమాజ హితం కోసం వనవాసీ కళ్యాణ పరిషత్ నిరంతరం పనిచేస్తోందని సంస్థ దక్షిణ మధ్య క్షేత్ర సంఘటనా కార్యదర్శి తాడేపల్లి శివరామకృష్ణ అన్నారు. దేశానికి ఉపయోగపడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే సంస్థ లక్ష్యమని తెలిపారు. సత్యనారాయణపురం గ్రామానికి చెందిన శ్రీతిరుమల మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ యజమాని బొగ్గవరపు శ్రీనివాసరావు□సీత మహాలక్ష్మి దంపతులు తమ కుమారుడు వెంకటచరణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని చర్లలోని కొమరం భీమ్ విద్యార్థి నిలయానికి రూ. 15 వేల విలువైన ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్‌తో పాటు క్వింటా బియ్యం అందజేశారు. విద్యార్థులకు స్వీట్లు, కారా, కేకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో శివరామకృష్ణ మాట్లాడుతూ, 1952లో జంషెడ్‌పూర్‌లో ప్రారంభమైన వనవాసీ కళ్యాణ పరిషత్ నేడు దేశవ్యాప్తంగా 245 విద్యార్థి నిలయాలను నిర్వహిస్తూ 8 వేల మందికి పైగా విద్యార్థులకు విద్య అందిస్తోందన్నారు. విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కారం, దేశభక్తి విలువలు పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆదివాసీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్న వనవాసీ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా సంస్థకు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వనవాసీ నాయకులు, నిలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మల్కాజ్‌గిరి సమస్యలపై మైనారిటీ వెల్ఫేర్ మంత్రి దృష్టికి వినతి

**-వక్ఫ్ భూముల నిషేధంతో 20 వేల కుటుంబాల ఇబ్బందులు : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనవరి 23 మన వార్త :**మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి మైనారిటీ వెల్ఫేర్ శాఖ మంత్రి మహమ్మద్ అసరుద్దీన్ ని మర్యాదపూర్వకంగా కలుసుకొని, మల్కాజ్‌గిరి నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మల్కాజ్‌గిరి నియోజకవర్గ పరిధిలో సుమారు 300 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న భూమిని, గత నవంబర్ 2024లో వక్ఫ్ బోర్డు ప్రాపర్టీగా ప్రకటిస్తూ, రిజిస్ట్రేషన్ యాక్ట్□1908 లోని సెక్షన్ 22ఏ కింద నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల, 76 కాలనీలకు చెందిన సుమారు 20,000 కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు సంవత్సరాలుగా ప్రభుత్వానికి ప్రాపర్టీ టాక్స్ చెల్లిస్తున్నప్పటికీ, భూములపై రిజిస్ట్రేషన్లు పూర్తిగా నిలిచిపోవడం, బ్యాంకుల ద్వారా గృహ రుణాలు మంజూరు కాకపోవడం, అత్యవసర అవసరాల కోసం అమ్మకం, గిఫ్ట్ డీడ్, సెటిల్‌మెంట్ వంటి లావాదేవీలు జరగకపోవడం వల్ల ప్రజలు ఆర్థికంగా మాత్రమే కాకుండా మానసికంగా కూడా తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని వివరించారు. ప్రజల హితాన్ని దృష్టిలో ఉంచుకొని, వాస్తవ పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి, ఈ భూములను సెక్షన్ 22ఏ, రిజిస్ట్రేషన్ యాక్ట్□1908 పరిధి నుంచి తొలగించి, చట్టబద్ధమైన ఆస్తి యజమానులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు. ఈ అంశంపై త్వరితగతిన స్పష్టమైన నిర్ణయం తీసుకోవడం ద్వారా వేలాది కుటుంబాలకు ఉపశమనం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా, మల్కాజ్‌గిరి నియోజకవర్గ పరిధిలో నివసిస్తున్న మైనారిటీ ముస్లిం మరియు క్రిస్టియన్ సమాజాలకు అవసరమైన స్మశానవాటికల కోసం తగిన స్థలాన్ని కేటాయించాలని కూడా మంత్రిని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. జనాభా పెరుగుతున్న నేపథ్యంలో స్మశానవాటికల లేమి వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఈ అంశాలపై స్పందించిన మైనారిటీ వెల్ఫేర్ శాఖ మంత్రి మహమ్మద్ అసరుద్దీన్ ఎమ్మెల్యే వినతిని సానుకూలంగా స్వీకరిస్తూ, సమస్యను సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి కాలనీ సంక్షేమ సంఘాల ప్రధాన కార్యదర్శి బి.టి. శ్రీనివాస్, సంపత్ యాదవ్ తదితరులు పాల్గొని, స్థానికుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.



## వసంత పంచమి సందర్భంగా సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ కె. హైమావతి



**సిద్దిపేట జిల్లా, జనవరి 23, మన వార్త ప్రతినిధి**వసంత పంచమి పురస్కరించుకుని చిన్న కోడూరుమండలంలోనివసంత పంచమి అనంతసాగర్ గ్రామంలో గల సరస్వతి క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సరస్వతి అమ్మవారినిదర్శించుకున్నారు. పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## జనసేన పార్టీలో చేరిన చొప్పదండి నియోజకవర్గ నాయకులు



**కొడిమ్యాల:జనవరి 23 మన వార్త ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్న అభివృద్ధి , కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయం కి టి. టి.డి నుండి 35 కోట్ల రూపాయల పండ్ తీసుకు రావడం చూసి తెలంగాణ లో వారి నాయకత్వం లో నడవాలి అని ,జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై కరీంనగర్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ చొప్పదండి నాయకులు మొగిలిపాలెం రమేష్,సోషల్ మీడియా ఇంచార్జ్ రాష్ట యువ జన నాయకులు రవీందర్ రెడ్డి ,మాధవరెడ్డి నిర్వహించన సమావేశం లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు శివారెడ్డి చల్లా ఆధ్వర్యంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ తాళ్ళూరి మరియు రాష్ట ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ సమక్షంలో పార్టీ లో చేరటం జరిగింది , వారితో పాటు తడగొండ నర్సింగ్ బాబు(జిల్లా ఎ,స్,ఎ,ర్ అట్రాసిటీ మెంబర్)కట్కూరి మల్లేశం (ఉదయ్ కట్కూరి ఫౌండేషన్ చైర్మన్ ), మాజీ ఉపసర్పంచ్ దర్మెందర్ గారు వీరితో పాటు 50మంది నాయకులు, కార్యకర్తలు పార్టీ లో చేరటం జరిగింది ఈ కార్యక్రమలో జనసేన పార్టీ రాష్ట నాయకులు నల్ల సురేష్ రెడ్డి , బండి నరేష్ , విద్యార్థి నాయకులు పెంటాల మహేష్ రాష్ట ,జిల్లా నాయకులు పాల్గొన్నారు

## రిలయన్స్ సిబిజీ క్యాంప్‌లో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం

**–ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన...**

**ఎల్కతుర్తి, జనవరి 23 మన వార్త ప్రతినిధి** 'అరైవ్ అలివ్'పై రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో భాగంగా 8వ రోజు (పరిశ్రమలు, రవాణా రంగం, కంపెనీలు, ఫ్యాక్టరీల విభాగం)గా ఎల్కతుర్తి మండలంలోని రిలయన్స్ సిబిజీ క్యాంప్‌లో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని ఎస్సై ప్రవీణ్ కుమార్ సూచించారు. అలాగే వాహనాలకు సంబంధించిన అన్ని చెల్లుబాటు అయ్యే ధృవపత్రాలు వాహనదారులు తప్పనిసరిగా వెంట ఉ




ంచుకోవాల్సిన అవసరంపై విస్తృతంగా అవగాహన కల్పించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్‌రిలయన్స్ సిబిజీ క్యాంప్‌లో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు, సిబ్బందిలో రోడ్డు భద్రతపై అవగాహన పెరిగిందని ఎల్కతుర్తి ఎస్ఐ అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు మరియు సిబ్బంది ఎల్కతుర్తి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు, సిబ్బందిలో రోడ్డు భద్రతపై అవగాహన పెరిగిందని ఎల్కతుర్తి ఎస్ఐ అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు మరియు సిబ్బంది ఎల్కతుర్తి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సరస్వతీ శిశుమందిర్లో భక్తిశ్రద్ధల మధ్య చిన్నారులకు అక్షరాభ్యాస మహోత్సవం



**భద్రాచలం, జనవరి 23. (మన వార్త ప్రతినిధి).** భద్రాచలం పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో శుక్రవారం అక్షరాభ్యాస మహోత్సవం భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. 3 సంవత్సరాల నుండి 5 సంవత్సరాల లోపు వయస్సు గల 65 మంది చిన్నారులు సరస్వతీ దేవి సన్నిధిలో అక్షరాభ్యాసం చేసుకొని తమ విద్యాభ్యాసానికి పవిత్రమైన ఆరంభం పలికారు. ఈ కార్యక్రమానికి 400 మందికి పైగా భక్తులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు హాజరై ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు అక్షరాభ్యాసం షోడశ సంస్కారాలలో అత్యంత ముఖ్యమైనదని, ఈ సంస్కారంతోనే చిన్నారుల విద్యాజీవితం ప్రారంభమవుతుందని పండితులు వివరించారు. సరస్వతీ దేవి ఆశీస్సులతో పిల్లలు విద్యావంతులుగా ఎదగాలని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల అధ్యక్షులు పాకాల దుర్గా ప్రసాద్, ఉపాధ్యక్షులు కమలకుమారి, గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు లలితకుమారి, పాఠశాల సభ్యులు మలిశెట్టి భాస్కరరావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు పాకాల దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం ఎంతో శుభప్రదమైన కార్యమని తెలిపారు. శ్రీ సరస్వతీ శిశు మందిర్లో కొలువైన సరస్వతీ దేవి సన్నిధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం తల్లిదండ్రులకు అదృష్టమని అన్నారు. చిన్నారుల భవిష్యత్తు విద్యా పరంగా, నైతికంగా, సాంస్కృతికంగా ఉజ్వలంగా ఉండాలని, సరస్వతీ దేవి అనుగ్రహంతో పాటు శ్రీ సీతారామచంద్రుల ఆశీస్సులు ఎల్లవేళలా వారికి ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చిన్నారులు, ఉపాధ్యాయులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన చిన్నారులు, తల్లిదండ్రులు, పెద్దలకు బాసర అమ్మవారి కుంకుమతో పాటు అమ్మవారి ఫోటోను అందజేశారు.

## వల్భాపూర్ గ్రామంలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**–లబ్ధిదారులకు ₹74,500 విలువైన చెక్కులు అందజేత..**

**ఎల్కతుర్తి జనవరి 23 మన వార్త ప్రతినిధి** ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కట్కూరి గౌతమ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి తిరుపతిరావుకు 60,000, పంచనేని ప్రశాంత్ రావుకు 14,500 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. పేదలు, అవసరాల్లో ఉన్నవారికి సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా మారుతోందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కిష్టారావు, రత్నాకర్ రావు, ముక్క ఐలయ్య, రామారావు, అంబాల రంజాన్, రఘునాథం తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అంగన్వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం...



**చిన్న శంకరంపేట జనవరి 23 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని మూడవ అంగన్వాడి కేంద్రంలో ఐదు అంగన్వాడి కేంద్రాలకు సంబంధించిన విద్యార్థులకు వసంత పంచమి పురస్కరించుకొని స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ చేతుల మీదుగా అక్షరాభ్యాసాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన చిన్నారులతో అక్షరాల దిద్దించారు అనంతరం ఆయన మాట్లాడుతూ వసంత పంచమి సరస్వతి మాత పుట్టినరోజు పురస్కరించుకొని చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ ఉపసర్పంచ్ భానుప్రసాద్, పాలకవర్గ సభ్యులు పోగుల రాజు, స్వరూప, నవదీప్ రెడ్డి తోపాటు అంగన్వాడి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి



**బెజ్జంకి,జనవరి 23,(మన వార్త ప్రతినిధి )** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని కల్లేపల్లి గ్రామంలో ఓటర్ దినోత్సవ సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ భీగుల్ల మోహన్ గ్రామపంచాయతీ పాలకవర్గం,ఓటర్లతో కలిసి ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు తప్పకుండా మీ యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని,ఎటువంటి ప్రభావాలకు,లోను కాకుండా, కుల,మత,వర్గ,విబేధాలు లేకుండా, ప్రశాంతమైన వాతావరణంలో రాజ్యాంగం మనకు కల్పించిన హక్కుగా భావించి అందరూ వినియోగించుకోలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి, గ్రామ ఉపసర్పంచ్ వినీత్,వార్డు సభ్యులు,అంగన్వాడీ టీచర్,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అల్టిట్యూడ్ పాఠశాలలో ఘనంగా అక్షరాభ్యాస మహోత్సవం



**ఎల్కతుర్తి జనవరి 23 మన వార్త ప్రతినిధి** ఎల్కతుర్తి మండలంలోని అల్టిట్యూడ్ పాఠశాలలో గురువారం అక్షరాభ్యాస మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు సరస్వతి పూజలు నిర్వహించి, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సంప్రదాయబద్ధంగా అక్షరాభ్యాస కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యాభ్యాసానికి తొలి అడుగు వేసిన చిన్నారులు అక్షరాలు రాస్తూ ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన పిల్లల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహం వ్యక్తం చేశారు. చదువుల తల్లి సరస్వతి దేవి ఆశీర్వాదాలతో తమ పిల్లలు మంచి విద్యతో పాటు సద్గుణాలు అలవరచుకోవాలని ఆకాంక్షించారు. సంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించిన ఈ అక్షరాభ్యాస మహోత్సవం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పుప్పురి కార్తీక్ రావు మాట్లాడుతూ, అక్షరాభ్యాసం చేస్తున్న చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లల భవిష్యత్తు □వలంగా ఉండాలని, ఉన్నత స్థాయికి చేరుకుని మంచి విద్యాబోధను నేర్చుకోవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు, గురువులు, పెద్దలను గౌరవించే మంచి నడవడికను అలవరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నవీన్, వైస్ ప్రిన్సిపల్ లింగం మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి, ఉపాధ్యాయులు సరిత, అంబాల లావణ్య, రమ్య, భవాని, రచన, మౌనిక, దివ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరగా నిర్వాహకులు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 2026




**సిద్దిపేట జిల్లా, జనవరి 23, మన వార్త ప్రతినిధి** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 2026 పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో జిల్లా రవాణా శాఖ అధికారి వి లక్ష్మణ్ సూచన మేరకు మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక శాఖ సారధి, రాజేష్,రవి,నేతృత్వంలోని కళాబృందాలు రహదారి భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రెండు కళాబృందాల సభ్యులు ఆటపాటలతో, మాటలతో రహదారి భద్రత నిబంధనల యొక్క ప్రాముఖ్యతను వాహనదారులకు వివరించడం జరిగింది. వివిధ రవాణా శాఖ సేవలనిమిత్తంకార్యాలయానికి వచ్చిన వారందరూ కళా బృందాల ప్రదర్శనను ఆసక్తిగా తిలకించడం తోపాటు చెప్పిన వివిధ భద్రతా సూచనలు తప్పకుండా పాటిస్తామని, రహదారి భద్రతానియమాలను ప్రజల వద్దకు చేర్చేందుకు జిల్లా రవాణాశాఖ అధికారులు చేస్తున్నకృషినిఅభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకరనారాయణ,మాట్లాడుతూ రహదారి భద్రత విద్య అనునది ప్రతి ఒక్కరు నేర్చుకుని తీరాల్సిన విద్య అని తద్వారా మనతోపాటు తోటి రహదారి ప్రయాణకులందరికీ శ్రేయస్కరమని సూచించారు. ప్రతి ఒక్కరూ భద్రత నిబంధనలు అయినా హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, మద్యం మత్తులో వాహనం నడపకుండుట , సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపకపోవడం , లాంటి మరెన్నో నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటిస్తే రహదారి ప్రమాదాలను చాలా వరకు తగ్గించవచ్చని, ఇప్పుడు జరుగుతున్న రహదారి ప్రమాదాల్లో చాలావరకు వాహన చోదకుల తప్పిదం వల్లనే జరుగుతున్నవి తప్ప వాహనాల సమస్యల వల్ల జరుగుతున్నవి చాలా తక్కువ అని పేర్కొన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ నిబద్ధతో రహదారి భద్రత నిబంధనలు పాటించాలని సూచించారు. ఇందులో భాగంగా కార్యక్రమం ముగింపులో అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి రహదారి భద్రత ప్రతిజ్ఞను చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి,రాజేష్ రవి నేతృత్వంలోని కళాబృంద సభ్యులు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సమ్మక్క –సారమ్మలకు మొక్కుల చెల్లించిన అంజనీపుత్ర ఎస్టేట్స్ ఎండీ పిల్లి రవి కుటుంబ సభ్యులు




**మందమర్రి, జనవరి 23 (మన వార్త ప్రతినిధి):** కోరిన కోరికలు తీర్చే వనదేవతలుగా ప్రఖ్యాతి చెందిన సమ్మక్క సారలమ్మకు తమ కోరికలు నెరవేరితే భక్తులు తమ నిలువెత్తు బంగారం (బెల్లం), మేకతో అమ్మవారిని కొలుచుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో అమ్మవార్లకు మంచిర్యాల అంజనీపుత్ర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి తండ్రి పిల్లి మల్లయ్య, పిల్లి రవి కూతురు శ్రీ నిత్యా లకు నిలువెత్తు బంగారాన్ని తులాభారం వేసి, అనంతరం పట్టణంలోని ఆయన నివాసంలో అమ్మవార్లకు మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా పిల్లి రవి మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే వన దేవతలు సమ్మక్క సారలమ్మ తల్లుల కృప కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆయన అమ్మవార్లను వేడుకున్నారు. ప్రజల ఆశీస్సులు, అమ్మవార్ల కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ తమపై, తమ కుటుంబం పై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లి రవి కుటుంబ సభ్యులు, మిత్రులు, అనుచరులు, అభిమానులు పాల్గొన్నారు.

## మరిగడ్డ పచ్చళ్ళు మూడో బ్రాంచ్ ప్రారంభం




**చందుర్తి, జనవరి 23,మన వార్త.** చందుర్తి మండలం మరిగడ్డ గ్రామానికి మంజూరయిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘ ఆర్థిక సహాయంతో సిరిసిల్ల పట్టణం లో "మరిగడ్డ పచ్చళ్ళు" మూడవ బ్రాంచ్ ని జిల్లా మత్స్య పారిశ్రామిక అధికారి అబ్జల్ భేగం శుక్రవారం ప్రారంభించారు. అనంతరం మత్స్య శాఖ అధికారి ఎం సౌజన్య మాట్లాడుతూ,ఆధారిత ఉత్పత్తులు ఐన చేప, రొయ్యల పచ్చళ్లకి, మార్కెట్ లో మంచి గిరాఖీ ఉందన్నారు. మొదటగా మరిగడ్డ, రెండవ బ్రాంచ్ వేములవాడ, మూడవ బ్రాంచ్ సిరిసిల్ల లో ప్రారంభం అయ్యిందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు చొప్పరి రాంచంద్రం, జాతీయ వ్యవసాయ సంస్థ జిల్లా ఇంచార్జ్ శ్రీ దిలీప్, జిల్లా కోఆర్డినేటర్ల శివ శంకర్, అభిలాష్,నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**భద్రాద్రి కొత్తగూడెం, చర్ల, జనవరి 23 (మన వార్త ప్రతినిధి).** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను చర్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు వర్మ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్లు నర్సిరెడ్డి, కేశవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ రాజు వర్మ మాట్లాడుతూ గ్రామాల్లో వ్యవసాయ కార్మికుల శ్రమ వల్లే ఉత్పత్తి జరుగుతుందని, రైతులు–కార్మికుల కష్టాన్ని సమాజం గౌరవించాలని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బందెల చంటి మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం సంఘం పోరాడుతుందని, పోడు భూములకు పట్టాలు సాధించామని తెలిపారు. విబీజీఆర్ఎంజీ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షురాలు ఊడుగుల షారు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మచ్చ రామారావు, మాజీ సెక్రటరీ కారం నరేష్, గణేష్ ఆటో యూనియన్ సెక్రటరీ పామర్ బాలాజీ, రైతు సంఘం నాయకులు బి. నవీన్ కుమార్, మండల కమిటీ సభ్యులు శ్యామల చంద్రం పాల్గొన్నారు.

## గనతంత్ర వేడుకలను వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి ఆదేశించారు



**సిద్దిపేట జిల్లా, జనవరి 23, మన వార్త ప్రతినిధి** గనతంత్ర వేడుకలను వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి ఆదేశించారు. ఐడిఓసి సమావేశ మందిరంలో కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మీ పెరుమాల్ తో కలిసి ఈ నెల 26 వ తేదీన గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కమిషనర్ పోలీస్ కార్యాలయంలో ఈనెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవ వేడుకలను పండగ వాతావరణంలో ఘనంగా నిర్వహించేందుకు వివిధ శాఖలకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు కళ్ళకు కట్టేలా గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయం, ఉద్యానవనం, సహకార, వైద్య ఆరోగ్యం, పోలీస్, ఫైర్, ఆర్టీసీ, ఫారెస్ట్, విద్యుత్, హౌసింగ్ తదితర 12 శాఖల శకటాలు, చేనేత, ఎస్సీ, బీసీ, ఎస్టీ కార్పొరేషన్లు, సంక్షేమ శాఖ, బ్యాంకర్స్, ఇరిగేషన్, మార్కెటింగ్, లేబర్, మిషన్ భగీరథ, సాంఘిక సంక్షేమ, వైద్య ఆరోగ్యశాఖ తదితర 15 శాఖల స్టాళ్లను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులచే సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, కార్యక్రమానికి వచ్చే అతిథులకు, విద్యార్థులకు, ప్రజలకు, ఉద్యోగులకు అందరికీ ఇబ్బంది కలగకుండా షామియానా, త్రాగునీరు వసతి కల్పించాలని, నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, తాత్కాలిక మూవబుల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ను కమిషనర్ ఆఫ్ పోలీస్ తో కలిసి సందర్శించి పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ను గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు ముస్తాబు చేయడంపై పరిశీలించి పోలీస్ పరేడ్ నిర్వహణ, శకటాలు, సంస్కృతిక కార్యమాల ప్రదర్శన మరియు స్టాళ్లు, డయాస్ తదితర కు ఏర్పాట్ల సంభందించిన అధికారులకు తగాదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, అదనపు డిసిపి సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఆర్డిఓ సదానందం, కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ తో క్రికెట్ వద్దన్న బాల్ థాక్రే....

**-శివ సేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి 23**భారతదేశం ప్రజాస్వామ్య దేశమని , విదేశీయులతో క్రికెట్ మంచిదే గాని పాకిస్తాన్ తో ఎప్పుడు క్రికెట్ ఆట ఆడవద్దని దేశభక్తుల అందరి అభిప్రాయం అదేనని , బాలసాహెబ్ బాల్ థాక్రే ఆరోజు చెప్పినట్లే జరుగుతున్నదని ఆరోజే బాలసాహెబ్ బాల్ థాక్రే మాటవింటే దేశంలో టెర్రరిస్టుల కార్యక్రమాలు తగ్గేవని పాలకులు ఆనాడు మాట వినలేదని , దానికి భారతదేశం దేశభక్తులను పొడగొట్టు కున్నదని శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రోజు వినాయక చౌరస్తాలో జరిగిన బాలసాహెబ్ బాల్ థాక్రే 99వ జన్మదినం సందర్భంగా పూస శ్రీనివాస్ మాట్లాడుతూ రాక్షస క్రీడతో దేశంలో అలజడులు సృష్టిస్తారని పాకిస్తాన్ ఎప్పటికి రక్తపాతమే కోరుకుంటుందని , ముంబాయిలో దాడులు చేసి వందలాది మందిని పొట్టన పెట్టుకుందని , ఇకనైన ఏ క్రీడలు పాకిస్తాన్ తో ఆడవద్దని శివసేన “యుబిటి“ కోరిక అని పూస శ్రీనివాస్ తెలిపారు.కొందరు స్వార్థ పరులు బంగ్లాదేశ్ నుండి వలస వస్తున్న వారికి ఊడిగం చేస్తున్నారని , తమగోతిని వారే తవ్వుకుంటున్నారని , ఇది భావి తరాలకు నష్టం కలిగిస్తున్నదని శ్రీనివాస్ హెచ్చరించారు. రాబోయే రోజుల్లో శివసేన యువతను సైనికులుగా తయారు చేయడానికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుంగిపట్ల కొండల్ రెడ్డి , నాయకులు స్వామి , బాలమల్లేష్ , గొర్రెంకల గణేష్ , శివ , అనితా రెడ్డి , సుప్రియ , జయంతి , నాగేశ్వర్ , మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కు పై విద్యార్థులకు అవగాహన కల్పించిన అధికారులు...



**నార్సింగి జనవరి 23 ( మన వార్త ప్రతినిధి)** నార్సింగి జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం తోపాటు, మండలం లోని అన్ని గ్రామ పంచాయతీలలో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గ్రేస్ బాయి ఆధ్వర్యంలో విద్యార్థులతో ఓటర్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులతో ఓటు హక్కు పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా గ్రేస్ బాయి, ఉపాధ్యాయులు విద్యార్థులకు ఓటు హక్కు వినియోగం పై అవగాహన కల్పిస్తూ ఓటు వేయడం ప్రతి పౌరుని భాధ్యత అని, ప్రజా స్వామ్యం లో ఓటు ఎంతో విలువైనదని అన్నారు. ఓటు వజ్రాయుధమని, ప్రతి ఒక్కరూ ఓటు విలువ తెలుసుకుని సరైన విధంగా ఓటు హక్కు ను వినియోగించు కోవాలని అన్నారు. ఎలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా, డబ్బులకు ప్రలోభ పడకుండా, కుల, మత, భాషా పరమైన ప్రభావానికి లోను కాకుండా నిర్భయంగా ఎన్నికలలో ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వంగా ప్రీతీ రెడ్డి, ఆర్ ఐ శ్రీధర్, మేఘన, ఎమ్ఎన్ఓ రామకృష్ణా, పాఠశాల ఉపాధ్యాయులు పూర్ణ చంద్రరావు, స్వామి పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది, రెవెన్యూ, పంచాయితీ రాజ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం దేశ పౌరులందరికీ ఇచ్చిన గొప్ప ఆయుధం ఓటు హక్కు.

**-జిల్లా కలెక్టర్ కే. హైమావతి...**

**సిద్దిపేట జిల్లా, జనవరి 23, మన వార్త ప్రతినిధి** భారత రాజ్యాంగం దేశ పౌరులందరికీ ఇచ్చిన గొప్ప ఆయుధం ఓటు హక్కు అని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి కే. హైమావతి అన్నారు.ఈనెల 25వ తేదీన జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమానికి హాజరైన వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బందితో ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశంలో స్వాతంత్రానికి పూర్వం కొన్ని ఉన్నత వర్గాలు మరియు ధనవంతులకు మాత్రమే ఓటు హక్కు ఉండేదని కానీ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత 25 జనవరి 1950 నాడు భారత రాజ్యాంగంలో 21 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించడం జరిగిందని దీని గుర్తుగా 2011 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్దినోత్సవంనిర్వహించడం జరుగుతుందని అన్నార. తర్వాత ఓటు హక్కు వయసును 18సంవత్సరాలకు సవరించి అమలు చేయడం జరిగిందని అన్నారు. ఏ దేశంలో లేని విధంగా భారత రాజ్యాంగం మనదేశంలో పౌరులకు స్వేచ్ఛను స్వాతంత్రాన్ని కల్పించిందని ఏ ఎన్నికలైనా కూడా ఓటు ప్రధాన పాత్ర పోషిస్తది కాబట్టి పౌరులందరూ తమకు నచ్చిన, సమాజానికి మేలు చేసేవ్యక్తులనుఎన్నుకోవడానికి ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని, ఓటు హక్కు ప్రాధాన్యతను ఇతరులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరి దేవస్థానంలో ఘనంగా రథసప్తమి వేడుకలు...

**-ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు...**

**-శోభాయమానంగా సప్త వాహన సేవ..దివ్య రథోత్సవం...**

**-స్వర్ణగిరి ఆలయ చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణ...**




**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి 23** తెలంగాణలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవ స్థానంలో ఈనెల 25 ఆదివారం రోజున శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి పరిపూర్ణ మంగళా శాసనాలతో రథసప్తమి వేడుకొలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మనేపల్లి రామారావు , చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపి కృష్ణలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం రోజు ఉదయం 6 గంటలకు సూర్యప్రభ వాహన సేవతో సంపూర్ణ ఆరోగ్యం లభించును , ఉదయం 8 గంటలకు చిన్న శేష వాహన సేవతో కాల సప్ప దోష నివారణ , ఉదయం 10 గంటలకు గజవాహన సేవతో దైవబలం , మధ్యాహ్నం 12 గంటలకు హనుమంత వాహన సేవతో సకల శత్రు బాధ , మధ్యాహ్నం 3 గంటలకు కల్ప వృక్ష వాహన సేవతో పశు సంపద , సాయంత్రం 5 గంటలకు చంద్రప్రభ వాహన సేవతో జాతకంలో గ్రహ దోష నివారణ , సాయంత్రం 6:30 లకు గరుడ వాహన సేవతో శీఘ్ర వివాహం , రాత్రి 8 గంటలకు దివ్య రథోత్సవం సకల కార్యసిద్ధి లభించును అని తెలిపారు. అలాగే రథసప్తమి వేడుకల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు..వచ్చే వేసవి కాలం దృశ భక్తులు సేద తీరేందుకు చలువ పందిళ్లు , మంచినీటి సదుపాయాలు ఏర్పాటు చేయబోతున్నట్లు చేశామని , ఈ రథం సప్తమి వేడులకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరుచున్నాము. సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణా చార్యులు మాట్లాడుతూ తం సూర్యం ప్రణమామ్యహం అంటూ రెండు చేతులతో నమస్కరిస్తే చాలు ఆరోగ్యాన్ని ఆయుష్షును ప్రసాదిస్తున్న ప్రత్యక్ష భగవానుడు శ్రీ సూర్య భగవానుడు అలాంటి సూర్య భగవానుడు ఎవరో కాదు నేనే అంటూ శ్రీకృష్ణ భగవానుడు ఆదిత్యానాం అహం విష్ణు అని ప్రకాశిస్తున్న సూర్యుని నేనే అంటూ స్పష్టం చేసిన వాడు శ్రీకృష్ణుడు. అలాంటి సూర్య భగవానుడు అవతరించిన రోజు మాఘ శుక్ల సప్తమి ఆరోజే రథసప్తమి అని ఆగమశాస్త్రం చెబుతుంది. అలాంటి రోజున అనగా ఈనెల 25 ఆదివారం రోజు స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి సప్త వాహనములపై అలాగే దివ్య రథముపై ఊరేగుతూ మనకు దర్శనం ఇవ్వబోతున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు.

## బొల్లెం చేరువు లో వసంత పంచమి వేడుకలు



**కొడిమ్యాల, జనవరి 23,మన వార్త.**కొడిమ్యాల మండలం కొండాపూర్ గ్రామం బొల్లెం చేరువు లో అంగన్వాడీ కేంద్రం లో శుక్రవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి.అంగన్వాడీ టీచర్ కనకట్ల లత ఆధ్వర్యంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. తల్లిదండ్రులు చిన్నారులను తీసుకువచ్చి అక్షరాభ్యాసం చేయించారు.అంగన్వాడీ టీచర్ చిన్నారుల చిట్టి చేతులతో అక్షరాలు దిద్దించారు. చిన్నారుల తో అంగన్వాడీ కేంద్రం సందడిగా మారింది.అనంతరం సరస్వతి మాత ఫోటోకి పూలమాలలు వేసి అక్షరాభ్యాసం చేయించిన తల్లి దండ్రులకు తీర్థ ప్రసాదాలను అందించారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి అర్వి శరత్ చంద్ర, కొండాపూర్ ఉపసర్పంచ్ గుండు రాజు, వార్డు మెంబర్లు దండవేణి దేవేంద్ర, పల్లె రాజు,గ్రామ పంచాయతీ కారోబార్ సంగేం సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మక ‘ప్రోకామ్ స్లామ్’ మెడల్స్ సాధించిన 8 మంది కానిస్టేబుళ్లు



**సిద్దిపేట జిల్లా,జనవరి 23, మన వార్త ప్రతినిధి** దేశవ్యాప్తంగా జరిగిన నాలుగు మెట్రోపాలిటన్ నగరాల మారథాన్‌లను విజయవంతంగా పూర్తి చేసిన సిద్దిపేట పోలీసులు దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ‘ప్రోకామ్ స్లామ్’ లో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్‌కు చెందిన 8 మంది కానిస్టేబుళ్లు అద్భుత ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించారు. ఈ ఘనత సాధించిన పోలీసు సిబ్బందిని సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్ రష్మీ పెరుమాళ్ ప్రత్యేకంగా అభినందించారు.ఒకే క్యాలెండర్ సంవత్సరం లో దేశంలోని నాలుగు ప్రధాన నగరాల్లో నిర్వహించే ముంబై మారథాన్ 42.195 కి.మీ (ఫుల్ మారథాన్), ఢిల్లీ మారథాన్ 21.09 కి.మీ (హాఫ్ మారథాన్), కోల్‌కతా మారథాన్ 25 కి.మీ, బెంగళూరు మారథాన్ 10 కి.మీ మారథాన్‌లను నిర్ణీత సమయంలో పూర్తి చేసిన ఈ ‘ప్రోకామ్ స్లామ్‘ గౌరవం దక్కుతుంది. మన కానిస్టేబుళ్ల1. ఎం. రాజీ రెడ్డి ( ఐటీ సెల్)2. ఎ హరికృష్ణ ( ఐటీ సెల్)3. పి రమేష్ ( ఐటీ సెల్)4. జి అశోక్ , సిద్దిపేట ట్రాఫిక్ 5. ఈ భానుచందర్ , ఎ ఆర్ కానిస్టేబుల్ 6. కె జగదీష్ , ఎ ఆర్ కానిస్టేబుల్ 7. కె. రమేష్ , తొగుట పోలీస్ స్టేషన్8. ఎస్ గోపాల్, సిద్దిపేట ట్రాఫిక్. ఈ సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ మాట్లాడుతూ.. “పోలీస్ విధుల్లో ఉంటూ, అత్యంత కఠినమైన ఈ మారథాన్‌ల కోసం శిక్షణ పొంది, నాలుగు నగరాల్లో పతకాలు సాధించడం గర్వకారణం. ఇది వారి క్రమశిక్షణకు శారీరక ధృడత్వానికి నిదర్శనం. వీరి విజయం తోటి సిబ్బందికి యువతకు స్ఫూర్తిదాయకం“ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్ పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి




**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, జనవరి 23 (మన వార్త ప్రతినిధి):**జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూరు మండలం కిష్టంపేటలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యావ్యవస్థను పటిష్టం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో అభివృద్ధి పనులు చేపట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో డిగ్రీ కళాశాలలో చేపట్టిన పనులను వేగవంతం చేయాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో నిర్మితమవుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి వంటశాల, పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు, అభివృద్ధి పనులు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కోటపల్లి మండల కేంద్రంలోని ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు, వంటశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థులకు సకల వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మధ్యాహ్నం భోజనంలో విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని తెలిపారు. 10వ తరగతి గదిని సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతూ వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5వేలు ఆర్థిక సాయం

### అందజేసిన కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



**కల్వకుర్తి జనవరి 23 మన వార్తా ప్రతినిధి** కడ్తాల్ మండలం మక్త మదరం గ్రామానికి చెందిన నింగ్యారీ కృష్ణయ్య అనారోగ్యంతో మృతి చెందగా బాదిత కుటుంబాన్ని పరామర్శించారు.ఇట్టి విషయాన్ని గ్రామ సర్పంచ్ నరసింహ గౌడ్ ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ దృష్టికి తీసుకువెళ్ళగా అట్టి కుటుంబానికి తక్షణ సహాయంగా రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కడ్తాల్ మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్ తమ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుడు నింగ్యరీ కృష్ణయ్య కుటుంబానికి 5 వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ భాష శ్రీధర్ నాయక్ మాజీ సర్పంచులు సులోచన సాయిలు హరిచంద్ నాయక్ లక్ష్మీ కృష్ణ నాయక్ మాజీ ఎంపిటిసి మంజుల చంద్రమౌళి వార్డు సభ్యులు సరిత నాగేష్ యాదయ్య మాజీ ఉపసర్పంచ్ గణేష్ రాములు నాయక్ నాయకులు బొద్దు కృష్ణయ్య ప్రభాకరు దుర్గం జంగయ్య కోటియా రాములు నరేష్ మర్ల చెన్నయ్య రమేష్ జలీల్ రాజేందర్ నరేష్ సాయిలు మల్లేష్ స్వామి చందు బాలకృష్ణ నరేందర్ క్రీడాకారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ ప్రోగ్రాం

**–ఒక్క రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తుంది...**

**సిద్దిపేట జిల్లా,జనవరి 23, మన వార్త ప్రతినిధి** కమిషనర్ ఆఫ్ పోలీస్ సిద్ధిపేట ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ ప్రోగ్రాం లో భాగంగా



అరవింద్ పటేల్, మేనేజర్ దేశాయ్ బీడీ కంపెనీ కార్మికులకు ఉద్యోగులకు రోడ్ సేఫ్టీ కార్యక్రమం నిర్వహించిన సిద్ధిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, సిద్ధిపేట వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్,మాట్లాడుతూ వాహనాలు దారులు అందరు కచ్చితంగా హెల్మెట్ ధరించవలెను, బెల్ట్ ధరించవలెనని అతివేగంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని, మద్యం సేవించి వివాహనాలు నడపకూడదని ఒకవేళ మద్యం సేవించి ఈ వాహనాలు నడుపుతూ పట్టుపడితే పదివేల రూపాయల జరిమానా విధించబడుతుందని రెండవసారి కూడా మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష కూడా విధించబడుతుందని చెప్పడం జరిగింది, రోడ్డుపైన వాహనాలు నడిపేప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి యాక్సిడెంట్ గురైతే వాళ్ల కుటుంబ పరిస్థితి ఎలా ఉంటుంది అనే విషయం గురించి చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా సిద్ధిపేట వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు మాట్లాడుతూ.రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని తెలిపారు. హైవే రోడ్డుపై ఉన్నందున రోడ్డు దాటేటప్పుడు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒక రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని మానసికంగా శారీరకంగా ఆర్థికంగాకృంగదీస్తుందన్నారు. మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అందరము కలిసికట్టుగా పనిచేయవలసి ఉందన్నారు. కావున ప్రతి ఒక్కరు వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు వహిస్తూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని సూచించారు. అలాగే అందరూ కలిసి రోడ్ సేఫ్టీ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

## నూతన కమిషనర్ వెంకట గోపాల్ ను కలిసిన బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య సభ్యులు



**గజ్వేల్ జనవరి 23 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన వెంకట గోపాల్ ను శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య సభ్యులు ఈ సందర్భంగా గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షులు శంకర్ శర్మ మాట్లాడుతూ, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వెంకట గోపాల్ ను మర్యాదపూర్వకంగా కలిసి వారిని ఆశీర్వదించడం జరిగిందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ముందు వరుసలో ఉండాలని కోరుకోవడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య సభ్యులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఓటు హక్కుప్రజాస్వామ్యానికి వజ్రాయుధం: జనరల్ డేవిడ్ రాజ్



**భద్రాచలం, జనవరి 23. (మన వార్త ప్రతినిధి).** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన వజ్రాయుధమని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హత గల పౌరుడు ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. శుక్రవారం ఐటిడిఏ ప్రాంగణంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐటిడిఏ యూనిట్ అధికారులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులతో కలిసి నిర్వహించిన కార్యక్రమంలో ఓటర్ల ప్రతిజ్ఞ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కుకు ఎంతో విలువ ఉందని, ఆ విలువను ప్రతి ఓటరు తెలుసుకొని తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఓటు హక్కుపై విస్తృత అవగాహన కల్పించడం ద్వారా సమర్థవంతమైన, బాధ్యతాయుతమైన పాలన సాధ్యమవుతుందని ఆయన అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హత గల గిరిజన యువత ఓటరుగా నమోదు చేసుకునేలా అధికారులు, యంత్రాంగం ప్రత్యేకంగా చొరవ చూపాలని, గిరిజన ప్రజల్లో ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ విస్తృత స్థాయిలో ప్రోత్సహించాలని సూచించారు. ఓటర్లను ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న దేశవ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటు హక్కు కోసం గతంలో ఎన్నో త్యాగాలు, పోరాటాలు జరిగాయని, వాటి విలువను గుర్తించి అర్హత గల ప్రతినిధులను ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రతి ఓటరుపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులతో కలిసి భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల నిర్వహణను పరిరక్షిస్తామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏవో సున్నం రాంబాబు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, పీవీటీజీ అధికారి గన్యా, ఉద్యానవన అధికారి ఉదయ్‌కుమార్, డీఎంజీసీసీ సమ్మయ్య, ఏపీఓ పవర్ వేణు, ఆర్‌ఓఎఫ్‌ఆర్‌డీటీ లక్ష్మీనారాయణ, డీఎస్ఓ ప్రభాకర్ రావు, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణతో పాటు వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మిస్సైన 7 ఏళ్ల బాలుడు సురక్షితంగా కుటుంబానికి అప్పగింత



**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, జనవరి 23 మన వార్త:** అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మచ్చబొల్లారం, ఎంఈఎస్ కాలనీలో నివాసం ఉండే సంజయ్ (7), తండ్రి పేరు రమేష్, అనే బాలుడు మిస్సైనట్లు సమాచారం అందింది. వృత్తి విద్యార్థి అయిన సంజయ్ అదృశ్యమైన ఘటనతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే అల్వాల్ పోలీసులు అప్రమత్తమై గాలింపు చర్యలు ప్రారంభించారు. ఈ క్రమంలో స్థానిక నివాసి మక్కల సర్వేష్ సహకారంతో కేవలం 30 నిమిషాల వ్యవధిలోనే బాలుడిని గుర్తించి సురక్షితంగా అతని తల్లిదండ్రులకు అప్పగించారు. తమ కుమారుడిని తిరిగి పొందడంతో తీవ్ర దుఃఖంలో ఉన్న తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ పోలీసులకు, స్థానిక వ్యక్తికి కృతజ్ఞతలు తెలిపారు. వేగవంతమైన చర్యలతో బాలుడిని గుర్తించి కుటుంబానికి అప్పగించిన అల్వాల్ పోలీసుల పాత్రను స్థానికులు అభినందించారు.

## బంగారం దొంగిలించిన ముగ్గురు మహిళలను అరెస్టు చేసిన మధిర పోలీసులు




**మధిర,జనవరి 23(మన వార్త):** మధిర అంబేద్కర్ సెంటర్లో ఉన్న వెంకటరమణ జ్యువలరీ షాపులోకి గురువారం ముగ్గురు మహిళలు వచ్చి చెవికి జుంకాలు చూపించమని అడిగి సదరు జువెలర్స్ యజమానిని మాటల్లో పెట్టి రెండు చెవి జుంకాలు మోసపూరితంగా దొంగతనం చేసినారు. దొంగతనం చేసిన మహిళలు చెవి ఝుంకాలను అమ్ముదామని మధిర కు రాగా పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులను చూసి భయపడుతుండగా వారిని ఎస్సై నవిత చెక్ చేయగా వారి దగ్గర అనుమానాస్పదంగా ఉన్నా బంగారు చెవి జుంకాలు ఎవరివి అని అడగ్గా మాది నందిగామ ఈ బంగారు నగలు అంబేద్కర్ సెంటర్లోని వెంకటరమణ జ్యువెలర్స్ లో దొంగతనం చేసాము అని వారు చేసిన నేరాన్ని ఒప్పుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ దోమల రమేష్ సబ్ ఇన్స్పెక్టర్స్ కిషోర్ కుమార్,నవిత,పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. పోలీసు వారి సూచన జ్యువలరీ షాపు యజమానులందరూ నాణ్యమైన సీసీ కెమెరాలు తమ తమ షాప్ లలో మరియు రోడ్డు సైడ్ కవర్ అయ్యే విధంగా అమర్చుకొని దాని నీ తరచుగా పర్యవేక్షించవలెను. బంగారు ఆభరణాలు చూపించేటప్పుడు జాగ్రత్తగా ఉండవలెను

## క్రీడల్లో పోటీతత్వమే గెలుపునకు తొలిమెట్టు వాలీబాల్ టోర్నమెంట్ ను ట్రస్ వేసి ప్రారంభించిన కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



**కల్వకుర్తి.జనవరి 23. మన వార్త వార్తా ప్రతినిధి** కడ్తాల్ మండలం మక్త మాదారం గ్రామపంచాయతీ పరిధిలో శ్రీ వేణుగోపాల స్వామి ఉత్సవాల సందర్భంగా మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ మక్త మందారం సర్పంచ్ నరసింహ గౌడ్ ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ లతో కలిసి ప్రారంభించిన కడ్తాల్ మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం తో పాటు శారీరకదారుఢ్యంపెంపొందుతుందని గ్రామీణయువతనుక్రీడల్లోప్రోత్సహించేందుకు గాను అన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయాలన్నారు. చదువులతో పాటు క్రీడల్లో రాణించేవారికి బంగారు భవిష్యత్తుఉంటుందన్నారు. యువత క్రీడల్లో రాణించి మంచి పేరు తెచ్చుకోవాలనిసూచించారు. క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం మాత్రమే కాకుండా మానసిక ఉల్లాసం పెంపొందుతుందని గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని క్రీడాకారులను సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ నరసింహ . లక్ష్మీ భాష. శ్రీధర్ నాయక్. మాజీ సర్పంచులు సులోచన సాయిలు. హరిచంద్ నాయక్. లక్ష్మీ కృష్ణ నాయక్. మాజీ ఎంపిటిసి మంజుల. చంద్రమౌళి. వార్డు సభ్యులు సరిత నాగేష్. యాదయ్య. మాజీ ఉపసర్పంచ్ గణేష్. రాములు నాయక్. నాయకులు బొద్దు కృష్ణయ్య. ప్రభాకర్. దుర్గం జంగయ్య. కోటియా. రాములు. నరేష్. మర్ల చెన్నయ్య. రమేష్. జలీల్. రాజేందర్. నరేష్. సాయిలు. మల్లేష్. స్వామి. చందు. బాలకృష్ణ. నరేందర్. క్రీడాకారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ వన్యప్రాణుల సర్వే నిర్వహించిన అటవీశాఖ అధికారులు...



**చిన్న శంకరంపేట జనవరి 23( మన వార్త ప్రతినిధి)** ఈనెల 19వ తేదీ నుండి 25వ తేదీ వరకు నిర్వహించే జాతీయ వన్య ప్రాణుల సర్వేలో భాగంగా నేడు చిన్న శంకరంపేట మండలం శాలిపేట గ్రామం అటవీ ప్రాంతంలో బీట్ ఆఫీసర్ ప్రశాంత్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు శాలిపేట అడవిలో దొరికిన పాదముద్రల ఆధారంగా చిరుత పులి పిల్లలతో అడవిలోనే ఉన్నదని తెలిపారు, ఈ విషయంపై గ్రామ ప్రజలకు పలు సూచనలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరుత పులి గురించి అవగాహన కల్పించడం జరిగిందని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని చిరుతపులి యొక్క కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలించడం జరుగుతుందని ఆయన తెలిపారు శాలిపేట అడవిలో చిరుత పులి పిల్లలతో ఉన్నదని ఆయన అన్నారు, పంటల పొలాల వద్దక పశువులను ఉంచకూడదని, రాత్రి వేళలో తమ పశువులను ఇంటి వద్దనే ఉంచుకోవాలని తెలిపారు, చిరుత పులి సంచారం ఉదయం 4 గంటల నుంచి ఏడు గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుంచి ఏడు గంటల వరకు ఆహారం కోసం బయట సంచరిస్తుందని ఈ సమయంలో పంట చేనుకు వెళ్లేవారు ఒంటరిగా వెళ్లకూడదని, ఎవరినైనా వెంట తోడుగా తీసుకు వెళ్లాలని బ్యాటరీ చేతిలో కర్రలు, పట్టుకొని పోవాలని వారు తెలిపారు,


## భద్రాచలంలో గిరి మాల్ ఏర్పాటు వేగవంతం చేయాలి



**– శ్రీరామనవమి నాటికి గిరి మాల్ ప్రారంభం...**
**– ఆదివాసీ ఉత్పత్తులకు వేదికగా గిరి మాల్...**


**భద్రాచలం. జనవరి 23. (మన వార్త ప్రతినిధి).** భద్రాచలం పట్టణంలో ఏర్పాటు చేయనున్న గిరి మాల్‌ను అత్యాధునిక హంగులతో, చూపరులను ఆకట్టుకునేలా రూపొందించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో వేగవంతంగా పనులు పూర్తి చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశించారు. శుక్రవారం తన ఛాంబర్‌లో డీఆర్డీఏ, ఐటీడీఏ అధికారులతో గిరి మాల్ ఏర్పాటు విషయమై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌జీ గ్రూపు మహిళలు, ఆదివాసీ గిరిజన గ్రామాల్లో సహజంగా లభించే ఆహార పదార్థాల వివరాలను యూనిట్ అధికారుల ద్వారా తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఆదివాసీ గిరిజన గ్రామాల్లో అడవులలో లభించే అటవీ ఫలాలు, కుంకుడుకాయలు, కరక్కాయలు, చింతచిగురు, ఇప్పపువ్వులతో పాటు ప్రజలకు అవసరమైన అన్ని రకాల నిత్యావసర వస్తువులను గిరి మాల్‌లో సరసమైన ధరలకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. భద్రాచలం పట్టణంలోని జీసీసీ గిరిజన బజార్‌ను సరికొత్త డిజైన్‌తో ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, వారం రోజుల్లో నాణ్యతతో పనులు ప్రారంభించి లైటింగ్ డిజైన్ ఏర్పాటు చేయాలని ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఏపీఓ పవర్ వేణును ఆదేశించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రైతుల వివరాలు, వారు పండించే పంటలు, సరఫరా చేసే ఉత్పత్తుల సమాచారాన్ని సేకరించాలని వ్యవసాయ అధికారి ఉదయ్‌కుమార్‌కు సూచించారు. గిరి మాల్‌లో ఉత్పత్తుల అమరిక, ర్యాకులు, ఫర్నిచర్, స్టోర్‌రూమ్ ఏర్పాట్లకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. మార్చి 10లోగా అన్ని పనులు పూర్తిచేసి, శ్రీరామనవమి నాటికి గిరి మాల్‌ను ప్రారంభించేందుకు అధికారులు బాధ్యతగా పనిచేయాలని పీఓ రాహుల్ సూచించారు. ఏజెన్సీ ప్రాంత ప్రజల సంక్షేమ లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న గిరి మాల్‌లో టూరిస్టులు, భక్తులు, చుట్టుపక్కల మండలాల ప్రజలకు అవసరమైన నిత్యావసర సరుకులు, పూజా సామాగ్రి, కాస్మోటిక్స్, ఇప్పపూలు, కరక్కాయ పౌడర్, కొబ్బరి కుడుకలు, అన్ని రకాల పప్పులు, మిల్లెట్ బిస్కెట్లు, తినుబండారాలు, బియ్యం, పచ్చళ్ళు, కారంపొడి, పసుపు, తృణధాన్యాలను ఆకర్షణీయమైన ప్యాకింగ్‌తో సరసమైన ధరలకు అందుబాటులో ఉంచేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏవో సున్నం రాంబాబు, ఉద్యానవన అధికారి ఉదయ్‌కుమార్, డీఎంజీసీసీ సమ్మయ్య, డీఈ హరీష్, టీఏ శ్రీనివాస్, జేడీఎం హరికృష్ణ, డీఆర్డీఏ ఏపీఎం ప్రసాద్‌రెడ్డి, ఏపీఎం త్రిగుణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ వన్యప్రాణుల సర్వేను పరిశీలించిన జిల్లా అటవిశాఖ అధికారి....




**రామాయంపేట జనవరి 23 ( మన వార్త ప్రతినిధి)** రామయంపేట మండలం లోని పలు అటవీ ప్రాంతాల్లో జాతీయ వన్యప్రాణుల సర్వేను రేంజ్ అధికారి విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీ నుండి నిర్వహిస్తున్నారు, నేడు అక్కన్నపేట అడవి ప్రాంతంలో నిర్వహిస్తున్న సర్వేను జిల్లా అటవీ శాఖ అధికారి జోజి పరిశీలించారు, 19వ తేదీ నుండి 25వ తేదీ వరకు నిర్వహించే ఈ సర్వేలో మూడు రోజులపాటు మాంసాహార జంతువులను, మూడు రోజులపాటు శాఖాహార జంతువుల సర్వే నిర్వహించడం జరుగుతుందని, దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ సర్వే శాఖాహార వన్య ప్రాణులు ఎన్ని ఉన్నాయి, మాంసాహార వన్య ప్రాణులు ఎన్ని ఉన్నాయనే సంఖ్య గుర్తించడం జరుగుతుందని జిల్లా అటవీ శాఖ అధికారి జోజి తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి జ్యోతితో పాటు రామాయంపేట రేంజ్ అధికారి విద్యాసాగర్ తో పాటు అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

## విజయ్‌కు హిట్ కావాలంటూ అభిమాని వేడుకోలు..



**హైదరాబాద్** రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ చివరిగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం మిశ్రమ స్పందన పొందడంతో అభిమానుల్లో కొంత నిరాశ నెలకొంది. గీత గోవిందం తర్వాత భారీ విజయాన్ని అందుకోలేకపోవడంతో ఆయన చేస్తున్న కొత్త సినిమాలపై ఫ్యాన్స్ భారీ ఆశలు పెట్టుకున్నారు. ప్రస్తుతం విజయ్ రెండు ప్రాజెక్టుల్లో నటిస్తున్నాడు. ఒకటి రవికిరణ్ కోలా దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం కాగా, మరోటి రాహుల్ సంకృత్యన్‌తో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్. ఈ రెండో చిత్రం రాయలసీమ నేపథ్యంతో పీరియాడ్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఓ అభిమాని దర్శకుడు రాహుల్ సంకృత్యన్‌కు భావోద్వేగ లేఖ రాశాడు. తన హీరోకు సరైన హిట్ పడాలని, ప్రతి సినిమాకు కుటుంబ సభ్యులను తీసుకెళ్లినా నిరాశే మిగులుతోందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ సినిమాతో అయినా విజయ్‌ను విజయపథంలో నిలబెట్టాలని కోరాడు. కథ నుంచి తుది రూపం వచ్చే వరకు ప్రతి దశను జాగ్రత్తగా చూసుకోవాలని విజ్ఞప్తి చేశాడు. దీనికి స్పందించిన దర్శకుడు అభిమానులకు గూస్‌బంప్స్ తెప్పించే సమాధానం ఇచ్చాడు. విజయ్ అభిమానుల ఆకలిని తీర్చేలా ఈ సినిమా ఉంటుందని హామీ ఇచ్చాడు. ఈ మాటలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో అభిమానుల్లో కొత్త ఉత్సాహం నిండింది. తమ హీరోకు ఈ సినిమా గట్టి విజయాన్ని తీసుకువస్తుందన్న నమ్మకం మరింత బలపడింది.

## నాగచైతన్యతో తొలి సంక్రాంతి..



**హైదరాబాద్** నటి శోభిత ధూళిపాళ ఇటీవల అక్కినేని నాగచైతన్యను వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. పెళ్లి తర్వాత ఆమె వ్యక్తిగత జీవితం, వృత్తి జీవితం రెండింటిపైనా అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో చాలా రోజుల తర్వాత తెలుగులో ఆమె నటించిన తాజా చిత్రం నేరుగా ఓటీటీ వేదికపై విడుదల కావడంతో శోభిత మీడియా ఇంటర్వ్యూల్లో పాల్గొని తన కొత్త జీవితం గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ భోగి పండగ తనకు చిన్నప్పటి నుంచే చాలా ఇష్టమని చెప్పింది. పాత వస్తువులను సేకరించి తెల్లవారుజామున మంట వేయడం, కుటుంబ సభ్యులందరూ కలిసి ఆ క్షణాన్ని ఆనందంగా గడపడం తనకు ప్రత్యేకమైన అనుభూతి అని తెలిపింది. గతంలో ప్రతి సంవత్సరం విశాఖకు వచ్చి ఇంట్లోనే భోగిని ఘనంగా చేసుకునేదానినని గుర్తు చేసుకుంది. అయితే ఈసారి పరిస్థితి భిన్నంగా ఉందని, పెళ్లి తర్వాత తొలి సంక్రాంతిని అక్కినేని కుటుంబంతో కలిసి జరుపుకున్నామని వెల్లడించింది. కుటుంబ సభ్యులంతా ఒకేచోట కలిసి పండుగను చేసుకోవడం చాలా ఆనందంగా అనిపించిందని చెప్పింది. నాగచైతన్యతో తన బంధం గురించి కూడా శోభిత ఓపెన్‌గా మాట్లాడింది. తాము సినిమాల గురించి సాధారణంగా మాట్లాడుకుంటామని, కానీ ఒకరి సినిమాలపై మరొకరు ఎక్కువగా జోక్యం చేసుకోమని స్పష్టం చేసింది. ప్రేక్షకుల అభిరుచి ఎలా మారుతోంది, కథలు ఎలా రూపుదిద్దుకుంటున్నాయి వంటి విషయాలపై చర్చిస్తామని తెలిపింది. అప్పుడప్పుడు మాత్రమే తన పనిపై అభిప్రాయం అడుగుతానని, కానీ కెరీర్‌కు సంబంధించిన నిర్ణయాలు మాత్రం తానే తీసుకుంటానని ధైర్యంగా చెప్పింది. ఇటు కొత్త కుటుంబ జీవితం ప్రారంభమైన వేళ, అటు కొత్త సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడం తనకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని శోభిత పేర్కొంది. తొలి సంక్రాంతిని భర్తతో కలిసి జరుపుకోవడం జీవితంలో మరచిపోలేని మధుర జ్ఞాపకంగా మిగిలిపోతుందని చెప్పింది. ఈ మార్పులతో తన జీవితంలో కొత్త అధ్యాయం మొదలైందని, అభిమానుల ప్రేమాభిమానాలే తనకు అసలైన బలం అని శోభిత భావోద్వేగంగా వెల్లడించింది.


## ఇషాన్ కిషన్, సూర్య ఊచకోత..

### రాయ్‌పూర్‌లో టీమిండియా మెమోరబుల్ విక్టరీ





రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ స్టేడియం ఒక అద్భుతమైన ఛేజింగ్‌కు వేదికైంది. 209 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆరంభంలోనే భారీ షాక్‌లు తగిలాయి. కేవలం 7 బంతుల వ్యవధిలోనే ఓపెనర్లు అభిషేక్ శర్మ (0), సంజూ శాంసన్ (6) పెవిలియన్ చేరారు. భారత్ 6 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో ఉన్న సమయంలో ఇషాన్ కిషన్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఇన్నింగ్స్‌ను భుజాలకు ఎత్తుకున్నారు. వీరిద్దరూ కివీస్ బౌలర్లను ఉతికేస్తూ కేవలం 8 ఓవర్లలోనే స్కోరును 100 దాటించారు. ముఖ్యంగా ఇషాన్ కిషన్ విధ్వంసం మామూలుగా లేదు. కేవలం 32 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్సర్లతో 76 పరుగులు చేసి భారత్ గెలుపును ఖాయం చేశాడు. మరోవైపు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన ఫామ్‌ను చాటుకుంటూ కేవలం 23 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. ఒక ఏడాది తర్వాత సూర్య తన ట్రేడ్ మార్క్ ఇన్నింగ్స్‌తో 360 డిగ్రీల షాట్లతో రాయ్‌పూర్ ఫ్యాన్స్‌ను అలరించాడు. సూర్య 37 బంతుల్లో 82 పరుగులు (నాటౌట్) చేసి ఆఖరి వరకు నిలబడి మ్యాచ్‌ను ముగించాడు. అతనికి తోడుగా శివమ్ దూబే (36 నాటౌట్) మెరుపులు మెరిపించడంతో భారత్ కేవలం 15.2 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి 209 పరుగులు చేసింది. అంటే మరో 28 బంతులు మిగిలి ఉండగానే భారత్ విజయం సాధించడం విశేషం. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 208 పరుగులు చేసింది. కివీస్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ 27 బంతుల్లో 47 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలవగా, రచిన్ రవీంద్ర (44) కూడా రాణించాడు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 2 వికెట్లు తీసి కివీస్‌ను కొంతవరకు కట్టడి చేయగలిగాడు. అయినప్పటికీ, కివీస్ భారీ స్కోరు సాధించినా.. అది భారత బ్యాటర్ల ధాటి ముందు ఏమాత్రం సరిపోలేదు. ఈ విజయంతో భారత్ 5 మ్యాచ్‌ల సిరీస్‌లో 2–0 ఆధిక్యాన్ని సంపాదించింది. రాయ్‌పూర్‌లో టీమిండియా ఆడుతున్న 100వ హోమ్ టీ20 మ్యాచ్‌లో ఇంతటి అద్భుత విజయం సాధించడం అభిమానులకు మర్చిపోలేని తీపి జ్ఞాపకం. ముఖ్యంగా ఒత్తిడిలో ఇషాన్ కిషన్, సూర్య ఆడిన తీరు వరల్డ్ కప్ 2026 ముందు టీమిండియాకు కొండంత బలాన్ని చేకూర్చింది. ఇక మూడో టీ20లో గెలిస్తే సిరీస్ భారత్ సొంతమవుతుంది.

## టీ20 ప్రపంచకప్ 2026కి ఈడెన్ గార్డెన్స్‌కు సంతృప్తికర రేటింగ్..



**కోల్‌కతా** ఫిబ్రవరి 7 నుంచి భారత్, శ్రీలంక వేదికగా ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్ 2026కు ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ టోర్నీలో ఎక్కువ మ్యాచ్‌లు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ మైదానంలో జరగనున్న నేపథ్యంలో అంతర్జాతీయ క్రికెట్ మండలి, భారత క్రికెట్ నియంత్రణ మండలి సంయుక్త తనిఖీ బృందం మైదానాన్ని సందర్శించింది. స్టేడియంలోని సౌకర్యాలు, పిచ్ పరిస్థితి, కార్పొరేట్ బాక్సులు, ప్రేక్షకుల భద్రత ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఈడెన్ గార్డెన్స్‌కు సంతృప్తికరం అనే రేటింగ్ ఇచ్చింది. మైదానంలో ఉన్న వసతులు మెరుగ్గా ఉన్నాయని, పెద్ద టోర్నీ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు అనుకూలంగా ఉన్నాయని అధికారులు ప్రశంసించారు. మెగా టోర్నీని విజయవంతంగా నిర్వహించేందుకు పూర్తి సహకారం అందిస్తామని అధికారులు తెలిపారు. ఈడెన్ గార్డెన్స్‌లో గ్రూప్ దశలో మొత్తం 5 మ్యాచ్‌లు జరగనున్నాయి. ప్రారంభ మ్యాచ్‌లలో ఒక కీలక మ్యాచ్ కూడా ఇదే వేదికగా నిర్వహించనున్నారు. పాకిస్తాన్ జట్టు మ్యాచ్‌లు శ్రీలంకలో జరగనుండగా, ఫలితాల ఆధారంగా సూపర్ 8, సెమీఫైనల్ మ్యాచ్‌లు కూడా ఈడెన్ గార్డెన్స్‌లో జరిగే అవకాశం ఉంది. అంతర్జాతీయ స్థాయి రేటింగ్ రావడంతో క్రికెట్ అభిమానుల్లో ఉత్సాహం పెరిగింది. ప్రపంచకప్ మ్యాచ్‌లు విజయవంతంగా నిర్వహించేందుకు స్థానిక అధికారులు మరింత వేగంగా ఏర్పాట్లు పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. ఈడెన్ గార్డెన్స్ మరోసారి ప్రపంచ క్రికెట్ దృష్టిని ఆకర్షించేందుకు సిద్ధమవుతోంది.


## చరిత్రలో మరో స్వర్ణ అధ్యాయం..




**హైదరాబాద్** భారత స్టార్ షట్లర్ పీవీ సింధు కెరీర్‌లో 500 విజయాలు సాధించి చరిత్ర సృష్టించడంతో దేశవ్యాప్తంగా ప్రశంసల జల్లు కురుస్తోంది. ఈ ఘనత సాధించిన తొలి భారతీయురాలిగా నిలిచిన సింధును తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి అభినందించారు. ఆట పట్ల ఆమె చూపిన అంకితభావం, క్రమశిక్షణ, పట్టుదల యువతకు ఆదర్శమని రేవంత్ కొనియాడారు. ఈ విజయం దేశానికి గర్వకారణమని పేర్కొంటూ భవిష్యత్తులో మరిన్ని శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. 2009లో అంతర్జాతీయ స్థాయిలో ప్రస్థానం ప్రారంభించిన సింధు గత 16 సంవత్సరాలుగా నిలకడైన ప్రదర్శనతో ఈ అరుదైన మైలురాయిని చేరుకుంది. ఒలింపిక్స్‌లో రజత, కాంస్య పతకాలు, ప్రపంచ స్థాయి బంగారు పతకం వంటి ఎన్నో ప్రతిష్టాత్మక విజయాలు ఆమె ఖాతాలో ఉన్నాయి. మహిళల సింగిల్స్ విభాగంలో అత్యధిక విజయాలు సాధించిన అగ్రశ్రేణి క్రీడాకారిణుల జాబితాలో సింధు స్థానం సంపాదించింది. బ్యాడ్మింటన్ వంటి తీవ్రమైన శారీరక శ్రమ అవసరమైన క్రీడలో 500 విజయాలు సాధించడం ఆమె దృఢమైన శారీరక దృఢత్వానికి, అచంచలమైన మనోధైర్యానికి నిదర్శనం. గాయాలు, ఫామ్‌లో హెచ్చుతగ్గులు ఎదురైనా ప్రతి సారి మరింత బలంగా తిరిగి నిలబడింది. సైనా నెహ్వాల్ తర్వాత భారత బ్యాడ్మింటన్‌కు ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన సింధు ఈ ఘనతతో తన మహత్తర స్థాయిని మరింత బలపరుచుకుంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

## గురుకులాల్లో 5.6.8.9 ఎస్సి ఎస్టీ బీసీ లకు ప్రవేశ పరీక్షల దరఖాస్తుల స్వీకరణ...




**–చివరి తేదీ 25 జనవరి 2026...**
**–డిసెంబర్ 11 ఆన్ లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం...**
**–నేటి వరకు లక్ష రెండు వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి 23** రాష్ట్రంలోని సంక్షేమ గురు కులాల్లో ఈ ఏడాది సీట్ల భర్తీకి నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల గడువు తేదీ 21-01-2026 నుండి తేది 25.01.2026 జనవరి వరకు తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు పొడిగించినట్లుగా తెలిపారు. గత నెల 11న ఆన్ లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కాగా , ఇప్పటి వరకు లక్షా రెండు వేలకు పైగా దరఖాస్తులు అందినట్ల వెల్లడించారు. ఇట్టి పొడగిశీచిన గడువును సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రి జిల్లా మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ నివాస విద్యా సంస్థల సొసైటీ డిఈఓ మాధవి తెలిపారు. అదే విధంగా ఎస్సీ ఎస్టీ బీసీ గురుకులాల్లో 6వ తరగతి నుండి 9వ తరగతుల్లో ఖాళీల కొరకు కూడా ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నారు. అన్ని దరఖాస్తులను https://tgcet.cgg.gov.in ద్వారా ఆన్ లైన్ లో మాత్రమే సమర్పించాలి. ఇట్టి అవకాశాని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సాంఘీక , గిరిజన , బీసీ , సాధారణ సంక్షేమ రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో ప్రవేశానికి నిర్వహించే ప్రవేశ పరీక్షను సంస్థల్లో ప్రవేశానికి ఫిబ్రవరి 22వ తేదీన నిర్వహించనున్నట్లు డిఈఓ మాదవి తెలిపారు.

## మండలానికి నూతనంగా గవర్నమెంట్ లైసెన్స్ సర్వేయర్ల నియామకం



**కల్వకుర్తి.జనవరి 23. మన వార్త ప్రతినిధి** తలకొండపల్లిమండలానికి నూతనంగా గవర్నమెంట్ లైసెన్స్ సర్వేయర్లుగా శంకర్, జీవన్, రామకృష్ణ, రాజేంద్ర ప్రసాద్, శ్రీను, అంజయ్య, ప్రదీప్, కళ్యాణ్ చక్రవర్తి నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు తాసిల్దార్ రమేష్ గారికి జాయినింగ్ రిపోర్టును అధికారికంగా సమర్పించారు. తెలంగాణ ప్రభుత్వం భూ పరిపాలన వ్యవస్థను మరింత పారదర్శకంగా, సులభతరంగా మార్చేందుకు భూభారతి పోర్టల్ ద్వారా భూముల కొలతలు నిర్వహించే విధంగా ప్రతిష్టాత్మకంగా గవర్నమెంట్ లైసెన్స్ సర్వేయర్లను నియమించింది. దీని ద్వారా రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, భూ తగాదాలు తలెత్తకుండా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుంది.ప్రభుత్వం నిర్ణయించిన సర్వే ఫీజు వివరాలు ఈ విధంగా ఉన్నాయి:0 నుంచి 2 ఎకరాల వరకు □ రూ. 1,000 2 నుంచి 5 ఎకరాల వరకు □ రూ. 2,000 5 నుంచి 10 ఎకరాల వరకు □ రూ. 5,000 10ఎకరాలకు మించిన భూమికి □ ఎకరాకు రూ. 500 చొప్పునఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని తమ భూ కొలతలు, హద్దుల నిర్ధారణ, భూ సంబంధిత సమస్యలనుపరిష్కరించుకోవాలని ఎమ్మార్వో గారు సూచించారు.

## వైభవంగా వసంత పంచమి వేడుకలు



**కొడిమ్యాల:జనవరి 23 మన వార్త ప్రతినిధి** జగిత్యాల జిల్లా జనవరి 23:కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో వైభవంగా వసంత పంచమి వేడుకలు. పదవ తరగతి విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేసారు. ప్రభుత్వ జిల్లా ఉన్నత బాలికల పాఠశాల ప్రాంగణంలోని 1983–84 బ్యాచ్ వారు నిర్మించిన సరస్వతి ధ్యాన మందిరము లో వసంత పంచమి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా చదువుల తల్లి సరస్వతీ దేవికి పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినిలతో కలిసి పంచామృత అభిషేకం, పుష్పార్చన, కుంకుమార్చన ఘనంగా జరిపించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలు, పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.పూజా కార్యక్రమాల అనంతరం పూర్వ విద్యార్థులు తమ సేవా గుణాన్ని చాటుకున్నారు. పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షల్లో ఉపయోగపడే విధంగా పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. తాము చదువుకున్న పాఠశాల పట్ల గౌరవంతో, ప్రతి ఏటా వసంత పంచమి రోజున ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని స్థానికులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, ఉప సర్పంచ్ గుర్రం నరసయ్య గౌడ్, మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ విజయేంద్ర, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఖచ్చితంగా అమలు చేయాలి



**–జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, జనవరి 23 (మన వార్త ప్రతినిధి):**రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అధికారులకు అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని శిక్షణలో నేర్చుకున్న అంశాలను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రత్యేక ఎన్నికల అధికారి శంకర్ తో కలిసి ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని, ఎన్నికల ప్రక్రియ నామినేషన్ దశ నుండి ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, రిటర్నింగ్ అధికారుల హ్యాండ్‌బుక్ ప్రకారం పారదర్శకంగా, నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాలని తెలిపారు. శిక్షణలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పరిపాలనా వ్యవస్థ, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ సిబ్బంది నియామకం, విధులు, ఎన్నికల సామగ్రి లభ్యత, పంపిణీ, ఎన్నికల నోటిఫికేషన్ జారీ, ఓటరు జాబితా ప్రదర్శన, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా ప్రచురణ, ఎన్నికల గుర్తుల కేటాయింపు, ప్రచార కాల పరిమితులు, పోలింగ్ ఏర్పాట్లు, పోలింగ్ రోజు విధులు, బ్యాలెట్ బాక్సుల మూసివేత, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన, ఎన్నికల ఖర్చుల పరిశీలనపై సమగ్ర అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియలో పోస్టల్ బ్యాలెట్లు, ఫారం–ఎ, ఫారం–బి, కుల ధృవీకరణ పత్రాలు, డిపాజిట్ రాయితీలు, అభ్యర్థులు సమర్పించవలసిన ఒరిజినల్ పత్రాలను జాగ్రత్తగా పరిశీలించాలని, నామినేషన్‌కు సంబంధించిన లోపాలు, తిరస్కరణలు ఎన్నికల నిబంధనల ప్రకారం స్పష్టంగా చేపట్టాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ కోసం సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించాలని, హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లతో సమన్వయం పాటిస్తూ చెక్‌లిస్ట్‌ను తప్పనిసరిగా అనుసరించాలని అధికారులకు సూచించారు. పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు విధులు, బ్యాలెట్ పేపర్లు, ఎన్నికల గుర్తుల కేటాయింపు, అభ్యర్థులు ఫారం–ఎ, ఫారం–బి, ఒరిజినల్ పత్రాలు సమర్పించాల్సిన అంశాలపై వివరించారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా శిక్షణ అందించాలని అధికారులకు సూచించారు. ఎన్నికల నిర్వహణ సమయంలో సైతం సంబంధిత శాఖల పనులు యథావిధిగా కొనసాగుతాయని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పలకలు పండ్లు పంపిణీ చేసిన సర్పంచ్ కృష్ణ గౌడ్....



**చిన్న శంకరంపేట జనవరి 23 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం చందాపూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో వసంత పంచమని పురస్కరించుకొని 22 మంది చిన్నారులకు పలకలు పండ్లను అందజేసి అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ కృష్ణ గౌడ్ హాజరై విద్యార్థులకు పలకలు పండ్లను ఆయన సొంత డబ్బులతో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసంత పంచమి సందర్భంగా విద్యార్థులకు పలకలను పండ్లను అందజేసినందుకు చాలా సంతోషంగా ఉందని విద్యార్థులు అమ్మవారి కృపా కటాక్షాలతో ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చెన్నాగౌడ్ కృష్ణ గౌడ్, అంగన్వాడి టీచర్ స్వప్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరమేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయురాలు తోటవ్వ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు

# 5 వార్డును అన్నివిధాల అభివృద్ధి చేస్తా..




**–ఆశతో కాదు ఆశయంతో మీ ముందుకు వస్తున్నా...**
**–నాయకునిగా కాదు మీ సేవకునిగా పని చేస్తా...**
**–5 వార్డు కౌన్సిలర్ బరిలో సునిత అశోక్...**

**జమ్మికుంట, జనవరి 23( మన వార్త ప్రతినిధి):**రాబోయే మున్సిపల్ ఎన్నికలలో జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా యాట్ల సునిత – అశోక్ బరిలో ఉన్నారు.మానవత్వంతో వార్డు ప్రజలకు అన్నివిధాల అండగా నిలుస్తూ వార్డు ప్రజల సమస్యలను తీర్చుతూ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో వుంటున్నాడు. మీ బిడ్డగా ఆదరించి గెలిపించి ఆశీర్వదించండి వార్డు ప్రజలను సునీత అశోక్ కోరుతున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ నేపథ్యం కలిగిన తన కి అవకాశం ఇస్తే.. నిస్వార్థంగా సేవ చేస్తూ వార్డు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటాననిహామీతెలిపారు. స్వార్థం కోసం రాజకీయాల్లోకి రావడంలేదని నిస్వార్ధంగా నిష్పక్షపాతంగా ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో ఎన్నికల బరిలో ఉంటున్నట్టు తెలిపారు మెరుగైన సమాజం ఏర్పాడాలంటే సమస్యలపై అవగాహనతో పాటు ప్రజల మన్ననలు పొందాలని కుటిల రాజకీయాలకు దూరంగా ఉంటూ సేవే లక్ష్యంగా పనిచేయాలని మీ ముందుకు వస్తున్నానని మీ బిడ్డకు మీ ఆశీర్వాదం అందించి ఆదరిస్తే గెలిచి మీకు అండగా ఉంటానని ఐదవ వార్డు ప్రజలను కోరుతున్నారు.వార్డు వాసునిగా ఇక్కడి స్థితిగతులపై తనకి పూర్తి అవగాహన ఉందని,నాయకునిగా కాదు మీ సేవకుడి గా పని చేస్తానని స్పష్టం చేశారు. అభివృద్ధి విషయంలో రాజీపడకుండా సమస్యల పరిష్కారంలో ముందుంటానని ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని యాట్ల సునీత అశోక్ ప్రజలను అభ్యర్థించారు.

# విద్యార్థులకు పెన్నులు,పుస్తకాలు పంపిణీ..



**జమ్మికుంట, జనవరి 23( మన వార్త ప్రతినిధి):**వసంత పంచమి సందర్భంగా పురస్కరించుకొని మోత్కులగూడెం ప్రభుత్వ పాఠశాలలో పొనగంటి రవికుమార్ (పిజెఆర్) ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్కులు, పెన్నులు, వివిధ రకాల స్టేషనరీ సామగ్రితో పాటు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పొనగంటి రవికుమార్ (పిజెఆర్) మాట్లాడుతూ సమాజాన్ని ముందుకు నడిపించే నిజమైన ఆయుధం విద్య అని చెప్పారు. పేద విద్యార్థులు చదువులో వెనుకబడకూడదనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని ,విద్యార్థులు ఇష్టంగా శ్రద్ధతో చదివి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలోఆకుల పోశయ్య, పొనగంటి సతీష్, సిరియాల విజయ్, ఆకుల తిరుపతి, కడెం సురేష్, కడెం సతీష్, ఏ.బూసి అజయ్, ఆకుల వంశీ, పంజ రవి,బోనగిరి అరుణ్,బోనగిరి ఉదయ్, పచ్చిమట్ల భాను ప్రసాద్, బోనగిరి సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ అభ్యర్థులు పోటీ..



**జమ్మికుంట, జనవరి 23( మన వార్త ప్రతినిధి):**మున్సిపాలిటీ ఎన్నికల లో జనసేన పార్టి నుండి అభ్యర్థులు పోటీ పడనున్నారు. తెలంగాణలో జనసేన పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తుందని జనసేన పార్టీ అధిష్టానం ప్రకటించడం జరిగింది.ఈ మేరకు హుజురాబాద్ నియోజకవర్గం, జమ్మికుంట మున్సిపాలిటీ లో ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. జనసేన పార్టీని నుండి పోటీ చేసే అభ్యర్థులు నుండి శుక్రవారం దరఖాస్తు స్వీకరించారు. పవన్ కళ్యాణ్ ఆశలు,సిద్ధాంతాలు కు ఆకర్షితులు అయి జమ్మికుంట నుండి అనేక మంది వివిధ పార్టీ నుండి చేరడానికి సిద్ధంగా ఉన్నారు. జమ్మికుంట లో ఈ సారి జనసేన బలంగా ముందుకు పోతుందని ఆపార్టి నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమం హుజురాబాద్ నియోజకవర్గం నాయకుడు భైరగోని అరవింద్ గౌడ్, మంద వేణు,జంపాల పవన్, ఎలుకపెల్లి శివ, సాయి ప్రకాష్, శివ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన వ్యక్తిని పరామర్శించిన సర్పంచ్ బొమ్మకంటి వంశవతి-రమేష్..



**వెంకటాపూర్ రామప్ప జనవరి23( మన వార్త ప్రతినిధి)** తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి.అనసూయ(సీతక్క) ఆదేశాలమేరకు,జిల్లా అధ్యక్షులు–పైడాకుల.అశోక్ సూచనల మేరకు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని సర్పంచ్ పరామర్శించారు.వెంకటాపూర్ మండలంలోని,లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన పసుల రామ్ చందర్ హనుమకొండలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు.విషయం తెలిసిన సర్పంచ్ బొమ్మకంటి వంశావతి–రమేష్ ఆసుపత్రి కి చేరుకొని,గాయపడిన రాంచందర్ ని పరామర్శించి అండగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లను కోరారు. అంతేకాకుండా తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.

# చేనేత రుణమాఫీ చెక్కుల పంపిణీ...

**–హాజరైన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి 23** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో చేనేత వృత్తి దారులకు ఊరటనిచ్చేలా చేనేత రుణమాఫీ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులైన చేనేత కార్మికులకు రుణమాఫీ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ చేనేత కార్మికులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైన బలమని , వారి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. చేనేత వృత్తిని ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రుణభారం నుంచి విముక్తి కలిగించడం ద్వారా చేనేత కార్మికులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగగలరని పేర్కొన్నారు. దీనిలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం మొదటి విడతగా ఆలేరు పట్టణం , యాదగిరి గుట్ట పట్టణం పరిధిలోని 164 చేనేత కార్మికుల యొక్క చేనేత కార్మికులకు రూ.1.18 కోట్ల నిధులు విడుదల చేయడం జరిగింది. ఆలేరు పట్టణంలో 151 చేనేత కార్మికులకు రూ.1.10 కోట్లు , యాదగిరిగుట్ట పట్టణంలో 13 చేనేత కార్మికులకు రూ. 0.83 కోట్లు నిధులు విడుదల చేయడం జరుగుతుందన్నారు.ఆలేరు నియోజకవర్గంలో నేతన్నకు పొదుపు పథకం కింద 1,607 మంది చేనేత కార్మికులు నమోదు అయినారు. వీరికి నెలకు రూ. 32.00 లక్షల చొప్పున ఇప్పటి వరకు రూ.64 లక్షల నిధులను విడుదల చేయడం జరిగిందన్నారు..అలాగే ఈ పథకంలో భాగంగా 2021–24 కాలానికి గాను ఆలేరు నియోజకవర్గంలోని 1862 చేనేత కార్మికుల కార్మికులకు రూ.18.60 కోట్ల నిధులు విడుదల చేయడం జరిగింది. ఇట్టి నిధులను నేతన్నల అకౌంట్ల లో జమ చేయడం జరిగింది. నేతన్నకు భీమా పథకం కింద ఆలేరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు చేనేత మర మగ్గములో 2257 కార్మికులు నమోదు కాబడ్డారు.. ఇప్పటివరకు చనిపోయిన కార్మికులు 52 మంది వారి యొక్క నామినిలకు రూ. 1.60 కోట నిధులు విడుదల చేయబడ్డాయని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి , ఆలేరు నియోజకవర్గ నేతన్నలు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట ప్రజాసేవే ధ్యేయంగా డాక్టర్ సురంజాన్ ముందడుగు..



**జమ్మికుంట,జనవరి 23 ( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట పట్టణంలో నిరుపేదలకు వైద్య సేవలు అందిస్తూ ప్రఖ్యాత కలిగిన డాక్టర్ సూరంజన్ కాంగ్రెస్ పార్టీలో చేరడం రాజకీయంగా, సామాజికంగా విశేష ప్రాధాన్యం సంతరించుకుంది. వైద్య వృత్తిలో పట్టణంలో ఏళ్లుగా పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తూ, వందలాది కుటుంబాలకు ఆశగా నిలిచిన ఆయన ఇప్పుడు రాజకీయంతో ప్రజాసేవను మరింత విస్తృతంగా చేయాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ,అభివృద్ధి పథకాలు, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల జీవితాల్లో వస్తున్న మార్పు తనను ఆకట్టుకున్నాయని డాక్టర్ సూరంజన్ తెలిపారు. అలాగే హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న పతకాలని చూసి కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగిందన్నారు."కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు నిజమైన న్యాయం జరుగుతోంది అని,సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం, అలాగే ఒడితల ప్రణవ్ చేస్తున్న ప్రజాసేవా కార్యక్రమాలు ఎంతో ప్రేరణనిచ్చాయని,ప్రణవ్ ఆధ్వర్యంలో జమ్మికుంట ప్రజలకు సేవ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.ఇప్పటివరకు వైద్యుడిగా చేసిన సేవను, ఇకపై ప్రజాప్రతినిధిగా మరింత బలంగా కొనసాగించడమే తన లక్ష్యమని డాక్టర్ సూరంజన్ స్పష్టం చేశారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో పేదల సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల మెరుగుదల,ఆరోగ్యం□పరిశుభ్రత□విద్య వంటి రంగాల్లో అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు.

## జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికలకు బిజెపి పార్టీ సిద్ధం..



**జమ్మికుంట, జనవరి 23( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు అధ్యక్షతన ఓ ఫంక్షన్ హాలులో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా జాతీయ కిసాన్ మోర్చ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ జడ్పీ ఛైర్పర్సన్ కనుమల్ల విజయ గణపతి హాజరై మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికలకు బిజెపి అగ్రనాయకత్వం సిద్ధంగా ఉందని, ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో మోడీ నాయకత్వంలో బిజెపి జెండా జమ్మికుంట మున్సిపాలిటీ పై ఎగురవేయాలని పిలుపునిచ్చారు, పన్నెండు సంవత్సరాల మోడీ పాలనలో అవినీతి రహిత పాలన అందిస్తూ, ప్రతి నెలా రేషన్ బియ్యం ఉచితంగా ఇస్తూ పేద, మధ్యతరగతి ఆకలి తీర్చుతున్నారని, డబుల్ బెడ్ రూమ్, ఇందిరమ్మ ఇళ్లను కేంద్రం నిధులతోనే ఇస్తున్నారని, జమ్మికుంట మున్సిపాలిటీ ప్రజల దాహార్తిని తీర్చేందుకు 36 కోట్ల రూపాయలను, జమ్మికుంట డిగ్రీ కళాశాల మైదానంలో యువతను క్రీడాకారులు గా తయారు చేయడానికి 6.5 కోట్ల రూపాయలను కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇచ్చారని తెలిపారు. రానున్న జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి అవకాశం ఇస్తే అధికంగా కేంద్ర నిధులు కేటాయించి అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తెలంగాణలో ముందు ఉంచుతామని, ఇంటి పన్నులు తగ్గిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో పుప్పాల రఘు, ఆకుల రాజేందర్, రమేష్ యాదవ్, సీనియర్ నాయకులు, 30 వార్డుల ఎన్నికల ఇంచార్జీలు, వార్డు కన్వీనర్, కో కన్వీనర్లు పాల్గొన్నారు.

## 6 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం...

**-మున్సిపాలిటీల ఎన్నికల సన్నాహక సమావేశం...**
**-హజరైన రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ సీతక్క..**
**-పాల్గొన్న డిసిసి ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి 23** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ బైపాస్ రోడ్ లో గల న్యూ వివేర హోటల్ లో జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల ఎన్నికల సందర్భంగా నిర్వహించిన సన్నాహక సమావేశంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి , భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంఛార్జి సితక్క ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సన్నాహక సమావేశంలో డీసీసీ ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్




హాజరైయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క అయిలయ్య ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య మాట్లాడుతూ జిల్లాలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమం , అభివృద్ధే లక్ష్యంగా పాలన సాగుతోందని తెలిపారు. మహిళలకు వడ్డీలేని రుణాలు , రైతులకు రైతు భరోసా , యువతకు ఉపాధి అవకాశాలు వంటి సంక్షేమ పథకాలు ప్రజల్లో కాంగ్రెస్ పై నమ్మకాన్ని మరింత పెంచాయని అన్నారు.రానున్న ఎన్నికల్లో ప్రతి కార్యకర్త బూత్ స్థాయి నుంచి సమన్వయంతో పనిచేస్తూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా తీసు కెళ్లాలని సూచించారు. నాయకులు , కార్యకర్తలు ఐక్యతతో ముందుకు సాగితే విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని స్పష్టం చేశారు. ఈ సమావేశం కాంగ్రెస్ పార్టీని మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం చేసే దిశగా కీలకంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

## మత్స్యగిరీంద్రస్వామి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత



**శంకరపట్నం:జనవరి23(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండలం కొత్తగట్టు శ్రీ మత్స్యగిరీంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను శుక్రవారం దేవస్థానం పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్,దేవస్థానం చైర్మన్ కోరెం రాజిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్,గొట్టే మధు,తాడిచెర్ల తిరుపతి,పాలకవర్గం సభ్యులు ఉన్నారు.

## చేనేత రుణమాఫీ చెక్కుల పంపిణీ...



**-హాజరైన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి 23** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో చేనేత వృత్తి దారులకు ఊరటనిచ్చేలా చేనేత రుణమాఫీ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులైన చేనేత కార్మికులకు రుణమాఫీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ చేనేత కార్మికులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైన బలమని , వారి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. చేనేత వృత్తిని ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రుణభారం నుంచి విముక్తి కలిగించడం ద్వారా చేనేత కార్మికులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగగలరని పేర్కొన్నారు. ఆలేరు నియోజకవర్గంలో నేతన్న రుణమాఫీ పథకం కింద 362 మంది చేనేత కార్మికులకు రూ. 2.69 కోట్లతో ప్రతిపాదనలు సమర్పించడం జరిగింది. దీనిలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం మొదటి విడతగా ఆలేరు పట్టణం , యాదగిరి గుట్ట పట్టణం పరిధిలోని 164 చేనేత కార్మికుల యొక్క చేనేత కార్మికులకు రూ.1.18 కోట్ల నిధులు విడుదల చేయడం జరిగింది. ఆలేరు పట్టణంలో 151 చేనేత కార్మికులకు రూ.1.10 కోట్లు , యాదగిరిగుట్ట పట్టణంలో 13 చేనేత కార్మికులకు రూ. 0.83 కోట్లు నిధులు విడుదల చేయడం జరుగుతుందన్నారు.ఆలేరు నియోజకవర్గంలో నేతన్నకు పొదుపు పథకం కింద 1,607 మంది చేనేత కార్మికులు నమోదు అయినారు. వీరికి నెలకు రూ. 32.00 లక్షల చొప్పున ఇప్పటి వరకు రూ.64 లక్షల నిధులను విడుదల చేయడం జరిగిందన్నారు..అలాగే ఈ పథకంలో భాగంగా 2021-24 కాలానికి గాను ఆలేరు నియోజకవర్గంలోని 1862 చేనేత కార్మికుల కార్మికులకు రూ.18.60 కోట్ల నిధులు విడుదల చేయడం జరిగింది. ఇట్టి నిధులను నేతన్నల అకౌంట్ల లో జమ చేయడం జరిగింది. నేతన్నకు భీమా పథకం కింద ఆలేరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు చేనేత మర మగ్గములో 2257 కార్మికులు నమోదు కాబడ్డారు.. ఇప్పటివరకు చనిపోయిన కార్మికులు 52 మంది వారి యొక్క నామినిలకు రూ. 1.60 కోట నిధులు విడుదల చేయబడ్డాయని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి , ఆలేరు నియోజకవర్గ నేతన్నలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంస్థను ప్రారంభించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్



**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జనవరి 23, మనవార్త.** వసునూరీ చరణ్ రెడ్డి స్థాపించిన ప్రామినెంట్ సైంటిఫిక్ ప్రైవేట్ లిమిటెడ్ నూతన సంస్థ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, టీపీసీసీ లేబర్ సెల్ వైస్ ప్రెసిడెంట్ వి.ఎస్. ప్రకాష్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జూబ్లీహిల్స్ లో ప్రామినెంట్ సైంటిఫిక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ను ప్రారంభించడం చాలా ఆనందంగా ఉంది అని, యువకులు ఇలాంటి సంస్థను ప్రారంభించి మరికొందరికి ఉపాధి అవకాశం కల్పించడం చాలా గొప్ప విషయమని సంస్థ యజమాని చరణ్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నటుడు కోటి యాదవ్, జెడ్పీటీసీ శ్రీను,శృతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వసంత పంచమీ వేడుకలు...




**జమ్మికుంట, జనవరి 23(మనవార్త)** జమ్మికుంటలో సరస్వతీ మాత పుట్టినరోజు వసంత పంచమిని పురస్కరించుకుని స్థానిక శ్రీ సరస్వతీ శిశుమందిర్ లో సరస్వతీ మాత పూజ అక్షరాభ్యాసం, విద్యార్థులకు నోట్ బుక్స్ , పెన్నులు వాసవి క్లబ్ లో ఆధ్వర్యంలో అధ్యక్షులు గుడివాడ వెంకట సతీష్ మరియు వాసవి సభ్యుల చేతుల మీదుగా అందజేయడ జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుడివాడ వెంకట సతీష్,ప్రధాన కార్యదర్శి రేణికుంట రాజు,ఆర్థిక కార్యదర్శి అయితు శ్రీనివాస్, ఐపీసి గంప సురేందర్,గో సేవా కోఆర్డినేటర్ రావికంటి నీలకంఠం,జిల్లా కోఆర్డినేటర్ పర్మినెంట్ ప్రాజెక్టు వ్యాంసాని రమేష్,జోన్ చైర్ పర్సన్ అయితు రమేష్ మరియు వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సోనీ టీసీఎల్‌తో సంచలన భాగస్వామ్యం..




**- టీవీ మార్కెట్‌లో కొత్త యుగం..!**

**న్యూఢిల్లీ** అంతర్జాతీయ టీవీ, హోమ్ ఆడియో ఉత్పత్తుల మార్కెట్‌లో కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయి. జపాన్ కేంద్రంగా పనిచేసే వినియోగ ఎలక్ట్రానిక్స్ దిగ్గజం సోనీ, చైనా కేంద్రంగా ఉన్న టీసీఎల్ కలిసి ఒక సంయుక్త సంస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయించాయి. దీనికి సంబంధించిన అవగాహనా ఒప్పందంపై ఇప్పటికే ఇరు సంస్థలు సంతకాలు చేశాయి. ఈ సంయుక్త సంస్థలో టీసీఎల్‌కు 51 శాతం వాటా ఉండగా, సోనీకి 49 శాతం వాటా ఉంటుంది. ఈ భాగస్వామ్యం ద్వారా తయారయ్యే టీవీలు, హోమ్ ఆడియో పరికరాలు సోనీ మరియు బ్రావియా బ్రాండ్ పేర్లతోనే మార్కెట్‌లో విక్రయించనున్నారు. పెట్టుబడుల పరిమాణానికి సంబంధించిన పూర్తి వివరాలను కంపెనీలు ఇంకా వెల్లడించలేదు. అయితే సోనీ బ్రాండ్ బలాన్ని వినియోగించుకుని అంతర్జాతీయ మార్కెట్‌లో తన అమ్మకాలను మరింత పెంచుకోవాలనే లక్ష్యంతో టీసీఎల్ ఈ సంయుక్త సంస్థకు ముందుకు వచ్చినట్లు మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ భాగస్వామ్యం ద్వారా నాణ్యమైన సాంకేతికత, ఆధునిక డిజైన్‌తో కొత్త ఉత్పత్తులు వినియోగదారుల ముందుకు వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.